# అభివృద్ధి చేస్తా ఆదరించండి

- 12 వార్డు కాన్సిలర్ అభ్యర్థి ఎం ఐ ఎం పార్టీ అభ్యర్థి న్యాయవాది మొహిద్ పటేల్ - ఆశీర్వదించి పట్టం కట్టండి

**నీలగిరి వార్త నారాయణఖేడ్ జనవరి 7 :**

అభివృద్ధి చేస్తా నన్ను ఆదరించి 12 వ వార్డు ఓటర్లు ఒకసారి తన గెలుపుకు అవకాశం ఇవ్వాలని 12 వ వార్డు ఎం ఐ ఎం పార్టీ కాన్సిలర్ అభ్యర్థి న్యాయవాది మొహిద్ పటేల్ ఓటర్లను కోరారు శనివారం ఎం ఐ ఎం పార్టీ తరపున ఎన్నికల ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుత ఐదు సంవత్సరాల పాటు ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజలకు సేవ చేస్తానన్నారు వార్డు ప్రజలు ఆదరించి ఆశీర్వదించలని ఆయన కోరారు. ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు శాశ్వత నీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక ప్రణాళిక చేస్తానని పచ్చదనం పరిశుభ్రత సిసి రోడ్లు తదితర పనులు చేయిస్తామన్నారు మీ అమూల్యమైన ఓటును పతంగి గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు.



# ఉచిత హెల్త్ అండ్ డెంటల్ క్యాంప్‌ను ప్రారంభించిన - పుప్పాల భాస్కర్

**నీలగిరివార్త ప్రతినిధి (టి. రమేష్ ) కుత్బుల్లాపూర్:**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, షాపూర్ నగర్ డివిజన్ పరిధిలోని సంజయ్ గాంధీ నగర్‌లో సాయి లత మోడల్ స్కూల్‌లో పాఠశాల కరస్పాండెంట్ శ్రీ దయాకర్ ఆధ్వర్యంలో, మల్లారెడ్డి మెడికల్ ఇన్స్టిట్యూషన్స్ సౌజన్యంతో ఉచిత హెల్త్ అండ్ డెంటల్ క్యాంప్‌ను విజయవంతంగా నిర్వహించడం జరిగింది.ఈ ఆరోగ్య శిబిరానికి అతిథిగా స్థానిక బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పుప్పాల భాస్కర్ సీనియర్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు మరియు బస్తీ కమిటీ అధ్యక్షులు లక్ష్మీనారాయణ తో కలిసి హాజరైయ్యారు .ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ, ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు ప్రజలకు ఎంతో ఉపయోగకరమని, ముఖ్యంగా పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు ఆరోగ్య సేవలు అందించడంలో ఇవి కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగించాలని నిర్వాహకులను అభినందించారు.ఈ కార్యక్రమంలో రాజ్ కుమార్ , రవి కుమార్ , ప్రసాద్ నాయుడు గారు, డేవిడ్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.




# డ్రైన్ బాక్స్ నిర్మాణ పనులను ప్రారంభించిన కార్పొరేటర్ సునీత

**మల్కాజిగిరి నీలగిరి వార్త**

గౌతమ్ నగర్ డివిజన్ సమగ్ర అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నానని మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నానని గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ పేర్కొన్నారు. గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని ఇందిరా నెహ్రూ నగర్ మూడు కమాన్ల వద్ద 42 లక్షల రూపాయలతో డ్రైన్ బాక్స్ నిర్మాణ పనులను ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం ప్రారంభించామని తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ మాట్లాడుతూ గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని గత ఐదు సంవత్సరాల కాలంగా అన్ని కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని తెలిపారు కార్యక్రమంలో అధికారులు బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

- ఇంటింటి ప్రచారంలో ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

**తాండూరు,పిబ్రవరి 7 నీలగిరి వార్త :**

కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అన్నారు. శనివారం రాత్రి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాండూర్ మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా వార్డు నెంబర్ 28,7లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు మేడి విజయ్ భాస్కర్ , బాతుల నాగరాజ్ ను అత్యధిక మెజారిటీ తో గెలుపుంచాలని కోరారు.




నీలగిరి వార్త
మన కోసం మన వార్త



ఆదివారం
08.02.2026


# గజ్వేల్ - ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలో పార్టీ అభ్యర్థులకు మద్దతుగా మాజీ శాసనసభ్యులు

## - కూన శ్రీశైలం గౌడ్ ప్రచారం

**నీలగిరివార్త ప్రతినిధి (టి. రమేష్ ) కుత్బుల్లాపూర్:**

మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో గజ్వేల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జిగా నియమితులైన మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల తరుపున ప్రచారం నిర్వహించారు. శనివారం మున్సిపల్ పరిధిలోని 1వ,8వ,9వ, 10వ మరియు 11వ,12వ వార్డులలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులు కప్ప మమత, గూగుల్లోత్ విజయ, ఉపేందర్ రెడ్డి, గౌరపు స్వామి, శిరిన్ బేగం, వెల్దండ నరసింహా రెడ్డి తరుపున గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి, జిల్లా అధ్యక్షురాలు ఆంక్ష రెడ్డి, తో కలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ మున్సిపాలిటీలోని మౌలిక వసతులు అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలు క్రింది స్థాయికి అందాలంటే రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి గజ్వేల్ మున్సిపాలిటీ పై కాంగ్రెస్ జెండా గురవేయాలని కోరారు.అదేవిధంగా మల్లన్న సాగర్ ముంపు ప్రాంతాల ప్రజల గురించి మాట్లాడుతూ గత ప్రభుత్వం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పెండింగ్ లో పెట్టిన ఆర్ఎన్ఆర్ ఆర్ &ఆర్ ప్యాకేజ్ నిధులు మరియు వారు ఎదుర్కొంటున్న ఇతర మౌలిక వసతుల సమస్యల గురించి తెలుసుకొని వాటిని పూర్తి చేయడానికి ప్రభుత్వంతో మాట్లాడి పూర్తి చేయడానికి కృషి చేస్తామని తెలిపారు..అదేవిధంగా గజ్వేల్ పట్టణంలోని స్థానిక రేణుక ఎల్లమ్మ తల్లిని దర్శించుకుని స్థానిక గౌడ సంఘం



ప్రతినిధుల ఆహ్వానం మేరకు సమావేశం నిర్వహించి వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు... .కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు రాజా గౌడ్ గారు ఇతర గౌడ సభ్యులు జంగం రమేష్ గౌడ్ అశోక్ గౌడ్, నరునె గౌడ్ ఇతర సభ్యులు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు...

# మీకోసం పనిచేసేందుకు సిద్ధమైన జనసేన అభ్యర్థులను గెలిపించాలి

- నోటు కోసం ఓటును అమ్ముకోవద్దు
- జనసేన నాయకులు ఎ.వి.రావు ఆధ్వర్యంలో జనసేన కార్నర్ మీటింగ్ లో పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఆర్కే సాగర్

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

నోటు కోసం ఓటు అమ్ముకోవద్దని నీతిగా నిజాయితీగా ఉంటూ మీ సమస్యలు పరిష్కరించే వారిని కౌన్సిలర్ అభ్యర్థిగా ఎన్నుకోవాలని జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి మొగలిరేకులు సీరియల్ ఫేమ్ ఆర్కే సాగర్ పిలుపునిచ్చారు. సూర్యాపేట జనసేన నాయకులు ఏవి రావు ఆధ్వర్యంలో శ్రీరామ్ నగర్ 32వ వార్డులో ఏర్పాటు చేసిన జనసేన కార్నర్ మీటింగ్ లో ఆయన పాల్గొని మాట్లాడారు. గెలిచేందుకు ప్రతి ఒక్కరి ఓట్ల కోసం నోట్ల పంచే ప్రతి నాయకుడు మోసగాడు అన్నారు. డబ్బులు పంచె నాయకులను ఎన్నుకోవద్దని వారిని ఎన్నుకుంటే మన బతుకులు ఆగమవుతాయన్నారు. మీకు అందుబాటులో ఉంటూ మీకోసం పనిచేసే నాయకులని వార్డు కౌన్సిలర్ గా గెలిపించాలన్నారు. మీకోసం పనిచేస్తే జనసేన కార్యకర్తలుగా ప్రతి వార్డులో తమ అభ్యర్థులు పోటీలో ఉన్నారని వారు మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సేవ చేసేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. పవన్ కళ్యాణ్ పిలుపుమేరకు నీతి నిజాయితీతో ఉంటూ ప్రజాసేవకి పాటుపడే జనసేన



అభ్యర్థుల టీ గ్లాస్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాల్సిందిగా అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో జనసేన ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇన్చార్జి మేకల సతీష్ రెడ్డి, 32వ వార్డు అభ్యర్థి రత్నావత్ రవి, రాపాని శ్రీనివాస్, ధరావత్ ఝాన్సీ, రవి, ఓరుగంటి జగదీశ్వరి, రామగిరి శివ సాయి, అజయ్, నిమ్మాది కళ్యాణ్ చక్రవర్తి తదితరులు ఉన్నారు.

# కేసీఆర్ పాలనలో మున్సిపల్ అభివృద్ధిని చూసి బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి

- అన్ని వర్గాల ప్రజలు బీఆర్ఎస్ వైపే!మున్సిపల్ పై గులాబి జెండ ఎగరడం ఖాయం
- పొలాస నరేందర్ మాజీ సర్పంచ్ మాజీ ధర్మకర్త - బీఅర్ఎస్ పార్టీ

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణం కెసిఅర్ ప్రభుత్వ పాలనలో మున్సిపల్ హయాంలో అన్నిరంగాల్లో ఊహించిన దానికంటే ఎక్కువగా అభివృద్ధి చెందిం దన్నది సత్యమని వేములవాడ అన్ని రంగాల్లో జరిగిన అభివృద్ధి కండ్లకు స్పష్టంగా కనబడుచున్నధని జరిగిన అభివృద్ధిని అన్ని వర్గాల వారు అంగీకరి స్తున్నారని మాజీ సర్పంచ్,మాజీ ధర్మకర్త, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పొలాస నరేందర్ మాట్లాడుతూ అన్నారు.కేసీఆర్ పాలనలో మున్సిపల్ హయాంలో ఎన్నో రంగాల్లో అభివృద్ధి చెందిన వేములవాడ పట్టణం ఏ మాత్రం అభివృద్ధి జరుగలేదని ఎవరన్న అంటే అది అసత్యమగునని, అభివృద్ధిని మెచ్చుకో కున్నను విమర్శించడం భావ్యం కాదని పొలాస నరేందర్ అన్నారు.పట్టణంలో 100 పడకల ఆసుపత్రి, ములవాగులో బ్రిడ్జీల నిర్మాణం పార్కుల నిర్మాణం, తార్ రోడ్లు, సిమెంటు రోడ్లు, మురికి కాలువల నిర్మాణం, ఫైర్ స్టేషన్,గ్రంధాలయం, కూరగాయల మార్కెట్, గుడి చెరువు దేవాలయం సుందరీకరణ, బద్దిపోచమ్మ దేవాలయం, మున్సిపల్ భవనం,మల్లారం రోడ్డులో ,తెలంగాణ చౌక్లో జంక్షన్ల ఏర్పాటు, మూలవాగులో చెక్ డ్యామ్స్ నిర్మాణం,వైకుంఠ ధామం,హైస్కూల్ నిర్మాణం,డంప్ యార్డ్,మిడ్ మానేర్ నుండి గుడి చెరువులోకి పైప్ లైన్,మిషన్ భగీరథ,మిషన్ కాకతీయ లాంటివి ఇంకా ఎన్నో అభివృద్ధి పనులు జరిగినవి నిజం కాదా అని పొలాస నరేందర్ అన్నారు.







గత 10 ఏండ్ల నుండి కేసీఆర్ పాలనలో వేములవాడలో జరిగిన అభివృద్ధిని చూసి పట్టణ ప్రజలు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకే జై కొడుతున్నారని, మున్సిపల్ పై బీఅర్ఎస్ పార్టీ జెండ ఎగరవేయడానికి ప్రజలు సంపూర్ణంగా,పూర్తి స్థాయిలో మద్దతు తెలుపుతున్నారని పొలాస నరేందర్ అన్నారు.

# కాంగ్రెస్ గారడి మాటలు విని మళ్ళీ మోసపోకండి

- మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి

**తాండూరు,పిబ్రవరి 7 నీలగిరి వార్త :**



కాంగ్రెస్ గారడి మాటలు విని మళ్ళీ మోసపోకండని మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి అన్నారు. శనివారం పాత తాండూరులో (19, 20, 32, మరియు 33 వార్డుల) స్ట్రీట్ కార్నర్ సమావేశంలో పైలెట్ రోహిత్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రాజు గౌడ్ తో కలిసి పాల్గొని ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు.అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ గారడి మాటలు విని మళ్ళీ మోసపోకండిని అన్నారు. ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజలను కాంగ్రెస్ మోసం చేసిందన్నారు.ఆసరా పించన్ రూ.2 వేల నుంచి రూ.4 వేలకు పెంచారా..??మహిళలకు ప్రతినెలా రూ.2,500ఇస్తామన్నారు.. ఇచ్చారా..?కల్యాణలక్ష్మీ కింద తులం బంగారం ఇస్తామన్నారు..ఇచ్చారు..??ఒక్కరికైనా తులం బంగారం వచ్చిందా..??గతంలో పెళ్లి జరిగిన నెల రోజులలో కల్యాణలక్ష్మీ చెక్కులను ఇచ్చేవారం,ఇప్పుడు పెళ్లి జరిగి పిల్లలు పుట్టిన తరువాత కూడా చెక్కులు రావడం లేదని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ నాయకుల మాటలు నమ్మి మళ్లీ మోసపోకండి,మిమ్మల్ని మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ కి ఓటు తో బుద్ధి చెప్పండని సూచించారు. కారు గుర్తుకు ఓటు వేసి 19, 20, 32, 33 వార్డుల బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించండన్నారు.

# అధికారుల నిర్లక్ష్యం వల్ల చిరువ్యాపారులకు అన్యాయం జరిగింది

- ఇక్కడ ప్రజాస్వామ్యం నడుస్తున్నది. రాజ్యాంగ పరిధిలోని పని చేయాలి.
- సిపిఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలభిందెల శ్రీనివాస్.

**నీలగిరివార్త ప్రతినిధి (టి. రమేష్ ) కుత్బుల్లాపూర్:**

ప్రగతి నగర్ అంబీర్ చెరువు వద్ద అమ్ముకునే చిరువ్యాపారులకు అన్యాయం చేయకుండా అలాగే అంబీర్ చెరువు అభివృద్ధి చేయాలని, అలాగే హైడ్రా కమిషనర్ ఎవ్వరితో మేము మాట్లాడాము అని అన్నారు అని కొంతమంది అంటుంటే విన్నాను అని ఒకవేళ ఆలా అంటే ఆది ప్రజాస్వామ్యం కాదు, నిజాంపేట్ సర్కిల్ రాజరికం కాదు అని హైడ్రా కమిషనర్ రంగనాధ్ రాజు కాదు అని ఇది ప్రజాస్వామ్యం కనుక ప్రజలకు సమాధానం చెప్పాలని అన్నారు. ప్రగతి నగర్ అంబీర్ చెరువులో గుర్రపు డెక్కలు పెరుగుతున్నాయి, దాని వల్ల దోమల బెడద అధికామౌతుందని, మొట్ట మొదట భారత కమ్యూనిస్ట్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించిన తరువాత అందరు నిరసనలు చేయడం ప్రారంభించారు అని అన్నారు. అలాగే బీఆరెస్ ప్రభుత్వం సమయంలో నిజాంపేట్ బండారు లే ఔట్ మునిగినప్పుడు అప్పటి మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ అంబీర్ చెరువును మినీ ట్యాంక్ బండ్ చేస్తాను అని చెప్పారు. అలాగే మూడు సార్లు గెలిచి ఎమ్మెల్యే వివేక్ కొంత మున్సిపల్ ఫండ్ పెట్టారు. ఆది టెండర్లకు జోబు నిండడానికి ఉపయోగపడింది. కానీ మినీ ట్యాంక్ బండ్ కాలేదు అని అన్నారు. అలాగే వారి ప్రభుత్వంలో చోటా మోటా లీడర్ల చిరు వ్యాపారుల వద్ద డబ్బులు వసూలు చేసుకునే వారు అని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలో కొంత మంది చోటా లీడర్లు కాంగ్రెస్ ప్రభుత్వం, ఇంచార్జ్ కోలన్ హనుమంతు రెడ్డి పేరు చెప్పి వసూలు చేసే ప్రయత్నం చేస్తున్నారు.అని అన్నారు. ఆది చూసిన బీఆరెస్ లీడర్లు అంబీర్ చెరువును అడ్డం పెట్టుకొని అధికారులకు చిరు వ్యాపారుల పై పిర్యాదు చేస్తున్నారు అని అన్నారు. అంబీర్ చెరువుతో పాటు తుర్క చెరువు, పాపయ్య కుంట, కొత్త కుంట, బాచుపల్లి మండల పరిధిలోని అని చెరువులు కుంటలు కాపాడి అభివృద్ధి చేయాలనీ హైడ్రా కమిషనర్ కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. కానీ కొంత మంది వ్యక్తులు మేమే అభివృద్ధి చేస్తున్నాము అని కాలర్ ఎగరవేస్తున్నారు అని, ఒక వ్యక్తి చేస్తే ఏ పని కాదు అని అందరూ కలిసి చేస్తేనే అభివృద్ధి అవుతుంది అని అన్నారు. మా డిమాండ్ ఏంటి అంటే అంబీర్ చెరువు కబ్జా కాకుండా కాపాడి, అభివృద్ధి చేయాలి. అలాగే రెక్కాడితే గాని డొక్కాడని చిరు వ్యాపారుల పొట్ట కొట్టకుండా వారికీ ప్రత్యన్యాయం సదుపాయాలు ఏర్పాటు చేసిన తరువాత వారిని అంబీర్ చెరువు నుండి ఖాళీ చేయించడం ప్రభుత్వ బాధ్యత అని అన్నారు. అలాగే నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ గా వచ్చిన గోపి ఐఏఎస్ వెజ్, నాన్ వెజ్ మార్కెట్ కోసం కొంత స్థలాన్ని కావాలని బాచుపల్లి మండల తహసీల్దార్ కీ ఒక లెటర్ పెడితే నిజాంపేట్ సర్వే నెంబర్ 87లోని స్థలాన్ని ఇచ్చారు. దానికి ఫెన్సింగ్ వేస్తుంటే నిజాంపేట్ స్థానిక ఎస్సీలు అట్టి స్థలం మాది అని కోర్టులో కేసు నడుస్తుంది అని చెప్పగా అట్టి స్థలంలో మార్కెట్ నిర్మాణ పని ఆపివేయడం జరిగింది. అని గుర్తు చేశారు. ఇప్పుడు అదే స్థలం చేపలు అమ్మే వారికీ చూపిస్తున్నారు. ఇప్పుడు



అధికారులు చూపెడుతున్న స్థలం గతంలో వెజ్ మార్కెట్ కు కేటాయించింది. దాని ఎదురుగా వున్న స్థలం నాన్ వెజ్ మార్కెట్కు కేటాయించిన్న స్థలం. అందులో చాలా కాలంగా అసాంఘిక కార్యక్రమలు అంటే మందు అమ్మే బెల్టు షాప్ నడిపిస్తున్నారు అని నిజాంపేట్లో అందరికి తెలిసిన విషయమే అయినా అధికారులు పట్టించుకోరు అని అన్నారు. ఇక్కడ అధికారుల పరిస్థితి ఎలా ఉంది అంటే తెలంగాణాలో ఒక సామెత ఉంది. చాటల తౌడు పోసి కుక్కలకి కొట్లాట పెట్టినట్లు ఉంది. అని అన్నారు. కనుక వెంటనే చిరు వ్యాపారులకు న్యాయం చేయాలనీ లేని పక్షంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమలు చేస్తాము అని హేచ్చరించారు. ఒక ప్రకటనలో సిపిఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలభిందెల శ్రీనివాస్ అన్నారు.

# ఆకట్టుకున్న దేవార్చన భరత నాట్య నృత్య ప్రదర్శన

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త :**

శేరిలింగంపల్లి లో పలువురు భరత నాట్య కళాకారుల నృత్య ప్రదర్శనలు ఎంతగానో అలరించాయి. ప్రముఖ భరత నాట్య గురువు సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని డోయెన్స్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన నారాయణి నాట్యాలయ మినీ ఆడిటోరియంలో నిర్వహించిన దేవార్చన భరత నాట్య ప్రదర్శనలు ప్రత్యేకంగా ఆకట్టుకున్నాయి. నృత్యకారులు ఊర్విజ, సోమవిధిగ్న, ఓహన, అవ్యా, హర్షిత, రుచితలు గణేశ కౌతం, జతీశ్వరం, శబ్దం, పద వర్ణం, గంగా కీర్తనం, శివ కీర్తనం, దేవి కీర్తనం, క్షత్రియ పదం, తిల్లాన, మంగళం అంశాలను భరత నాట్య నృత్య రూపకంలో ప్రదర్శించి ప్రేక్షకులను, కళారాధకులనీ ఆకట్టుకున్నారు.



# అంగరంగ వైభవంగా శ్రీ శ్రీ శ్రీ దేవీ భూదేవీ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**

హపీజ్ పేట్ శివాలయం,వెంకటేశ్వర ఆలయంలోహపీజ్ పేట్ వాస్తవ్యులు నిమ్మల అరుణ వేణుగోపాల్ పటేల్ దంపతుల ఆధ్వర్యంలో ఘనంగా బ్రహ్మోత్సవాలు ప్రారంభం అయ్యాయి. ఈ కార్యక్రమంలో నిమ్మల రామకృష్ణ గౌడ్ దంపతులు, నిమ్మలఆనంద్ కుమార్ గౌడ్ దంపతులు పాల్గొన్నారు. 8వ తేదీ ఆదివారం రోజున హపీజ్ పేట్ ఆలయం లో 7.30 ని. లకు ద్వారాతోరణ పూజ, ధ్వజ కుంభ ఆరాధన, మూలమంత్ర సహిత శ్రీ వేంకటేశ్వరస్వామి హోమం, నిత్యపూర్ణాహుతి, బలిహరణం.ఉవ 10.30 ని.లకు శ్రీ శ్రీదేవీ భూదేవీ సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి తిరుక్కళ్యాణ మహోత్సవం (అన్నదానం) జరుగును.

09-02-2026సోమవారం రోజున సావ 6.00 గం. లకు శ్రీ విష్ణుసహస్రనామ పారాయణం, ద్వారాతోరణ పూజ, చతు: స్థానార్చన, శ్రీ సుదర్శన నారసింహ హోమం, బలిహరణం, తీర్థప్రసాదగోష్ఠి.ఉవ 9.00 గం. లకు చతు: స్థానార్చన, మూర్తికుంభ ఆరాధన, మూలమంత్ర సహిత శ్రీ రామరక్షాహోమం, మహా పూర్ణాహుతి, యాగ బలిహరణం, కలశ ఉద్వాసన, కుంభప్రోక్షణ, చక్రస్నానం, తీర్థప్రసాదగోష్ఠి.సా॥ 6.00 గం. లకు శ్రీ విష్ణుసహస్రనామ పారాయణం, శ్రీ విష్వక్సేనపూజ, దేవతోద్వాసన, ద్వాదశ ఆరాధన, శ్రీ పుష్పయాగం, సప్తావరణ పూజ, వేద ఆశీర్వచనం, అర్చక ఆచార్య సన్మానం, తీర్థప్రసాదగోష్ఠి.కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి సేవలో తరించి శ్రీ శ్రీనివాసుని అనుగ్రహం పొందగలరు.ఈ కార్యక్రమవ ఖలు ప్రసాద్, సాయి పండితుల ఆధ్వర్యంలో నిర్వహించబడును. 08-02-2026 మవ



12.00 గం. లకు అన్నసమారాధన జరుగును. ఈ కార్యక్రమంలో భక్త మహాశయులు పాల్గొని స్వామివారి కృపా కటాక్షాల కి పాత్రులు కావాలని మనవి చేశారు. ఈ కళ్యాణమును జరిపించు వారు శ్రీమతి, శ్రీ నిమ్మల అరుణ వేణు గోపాల్ పటెల్ వారి కుటుంబ సభ్యులు, ఆలయ కమిటి ఓల్డ్ హఫీజ్ పేట్ వారి సంయుక్త అద్వర్యంలో నిర్వహిస్తున్నారు.

# మాత రమాబాయి అంబేద్కర్ జయంతి ఘనమైన నివాళులు

**నీలగిరివార్త ప్రతినిధి (టి. రమేష్ ) కుత్బుల్లాపూర్:**

సూరారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అండ్ బాబు జగజీవన్ రామ్ భవనంలో ఎమ్మార్పీఎస్ మరియు దళిత సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో మాత రమాబాయి అంబేద్కర్ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు .అలాగే దళిత నాయకులు మాట్లాడుతూ ప్రపంచ మేధావి డాక్టర్ భీమ్రావు అంబేద్కర్ కొలంబియా యూనివర్సిటీ చదువుకోవడానికి డబ్బులు లేని సమయంలో మాత రమాబాయి పిడకలు చేసి అమ్మగా వచ్చిన డబ్బులు మనీ ఆర్డర్ చేసేవారని గుర్తు చేసుకున్నారు ఈ కార్యక్రమంలో ప్రేమ అందరికీ శుభోదయం దళిత సంఘాల ఐక్య వేదిక కమిటీ చైర్మన్ డాక్టర్ అవిజే జేమ్స్ ఎమ్మార్పీఎస్ నాయకులు సిల్వర్ శ్రీనివాస్ మాదిగ రాస మల్ల యాదగిరి మాదిగ దళిత సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు భూ దాల అమర్ బాబు కాటం దేవయ్య భూదాల విజయభాస్కరరావు బాలరాజు బన్సోడె సాంబ తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలి

- సనుగుల గ్రామ సర్పంచ్ బొడిగె లావణ్య అనిల్ గౌడ్
- ప్రధానోపాధ్యాయులు ముఖేష్ కటుకూరి

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం సనుగుల ప్రాథమిక పాఠశాల లో ఇటీవల పాఠశాలలో నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ఆదర్ష యూత్ దాతల సహకారంతో వారి ఆద్వర్యంలో పిల్లలకు బహుమతులు అందించారు ఇందులో సనుగుల గ్రామ సర్పంచ్ బొడిగె లావణ్య అనిల్ గౌడ్ గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందించారు ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ముఖేష్ కటుకూరి మాట్లాడుతూ ఆటలు శారీరక ధారుడ్యాన్ని మానసిక ఉల్లాసాన్ని, క్రీడా స్ఫూర్తిని ప్రదర్షించేలా ఉండాలని, గెలుపు ఓటములను సమానంగా తీసుకునేలా బహుమతులు పొందటం కోసమే ఆటలు ఆడటం కాకుండా స్నేహ భావాన్ని జాతీయ సమైక్యత భావాన్ని పొందేలా ఉంటుందని అన్నారు ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ శెనిగరపు స్వామి ఆదర్ష యూత్ ప్రెసిడెంట్ యాస సుదర్శన్ ఉపాధ్యాయులు మేకల పద్మ, కోరెపు శ్రీనివాస్, నాతరి నాగమణి, చింతల హరిష్మ, ఎగోళం మాదవి, యాస నవ్యలు తదితరులు పాల్గొన్నారు.





# 60వ డివిజన్‌లో దంపతుల ఒంటరి ప్రచారం

**నిలగిరి వార్త, పెద్దపల్లి జిల్లా ప్రతినిధి: ఫిబ్రవరి 07:**

రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 60వ డివిజన్‌లో జనసేన పార్టీ అభ్యర్థి దుబ్బ మనస నాని దంపతులు ఒంటరి ప్రచారాన్ని ముమ్మరం చేస్తున్నారు. పార్టీ పెద్ద నాయకుల సహాయం లేకుండా, స్వయంగా ఇంటింటా తిరుగుతూ ప్రజల వద్దకు వెళ్లి ప్రచారం నిర్వహిస్తున్నారు.ప్రజలతో నేరుగా మాట్లాడుతూ వారి సమస్యలను తెలుసుకుంటూ, వాటి పరిష్కారానికి కృషి చేస్తామని దంపతులు తెలిపారు. డివిజన్ అభివృద్ధే తమ ప్రధాన లక్ష్యమని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని వారు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా గాజు గ్లాసు గుర్తుకు ఓటు వేసి జనసేన పార్టీని గెలిపించాలని ప్రజలను దంపతులు కోరారు. నిజాయితీగా, నిస్వార్థంగా సేవ చేయాలనే సంకల్పంతో ముందుకు సాగుతున్నామని తెలిపారు.నాయకులు లేకపోయినా దంపతులు చేస్తున్న ఈ ఒంటరి ప్రచారానికి ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోందని స్థానికులు తెలిపారు. సరళత, పారదర్శకతతో కూడిన పాలనకే తాము మద్దతు ఇస్తున్నామని ప్రజలు పేర్కొన్నారు.



# మియాపూర్‌లో నేడు బాడ్మింటన్ టోర్నమెంట్ ప్రారంభం

- లయన్ డి.ఎస్.ఆర్.కె ప్రసాద్ ఆధ్వర్యంలో క్రీడా సంబరం..

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**



ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు లయన్ డి.ఎస్.ఆర్.కె ప్రసాద్ ఆధ్వర్యంలో మియాపూర్‌లో భారీ బాడ్మింటన్ టోర్నమెంట్ నిర్వహించబడుతోంది. క్రీడల పట్ల యువతకు ఆసక్తిని పెంపొందించడం ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించడమే లక్ష్యంగా ఈ పోటీలను ఏర్పాటు చేశారు.ఈ టోర్నమెంటును ఆదివారం ఉదయం మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ చేతుల మీదుగా ప్రారంభం అవుతుంది. అనంతరం పోటీ లో గెలిచిన విజేతలకి శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ ,రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మొవ్వ సత్యనారాయణ, మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ ల చేతుల మీదుగా బహుమతులు ఇవ్వబడును.

**టోర్నమెంట్ వివరాలు:**

నిర్వాహకులు ప్రసాద్స్ ఫౌండేషన్ లయన్ డి.ఎస్.ఆర్.కె ప్రసాద్ నేతృత్వంలో జరుగుతాయి.వేదిక: ఫ్రెండ్స్ బాడ్మింటన్ కోర్టు, శ్రీ ఆరోబిందో కాలనీ, జె పి నగర్, మియాపూర్, హైదరాబాద్.ఈ క్రీడా పోటీలకు స్థానిక యువత, బాడ్మింటన్ క్రీడాకారులు పెద్ద ఎత్తున తరలివచ్చి టోర్నమెంట్ లో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా నిర్వాహకులు తెలియజేశారు.

# తాండూరుకు సి ఎం వరాల జల్లు

**తాండూరు,ఫిబ్రవరి 7 నీలగిరి వార్త :**

రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి తాండూరుకు వరాల జల్లు కురుపించారు. పరిగిలో ప్రజా పాలన ప్రగతిబాట సభలో తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి కోరిక మేరకు తాండూరుకు అండర్ డ్రైనేజీ చేయడంతో పాటు కాగ్నా నుంచి తాగు నీటి సౌకర్యం కల్పిస్తాం అని సి ఎం హామీ ఇచ్చారు.





# బిఆర్ఎస్ తోనే అభివృద్ధి

- మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో పైలెట్ రోహిత్ రెడ్డి

**తాండూరు,పిబ్రవరి 7 నీలగిరి వార్త :**

బిఆర్ఎస్ తోనే అభివృద్ధి సాధ్యం అవుతుందని తాండూరు మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి అన్నారు. శనివారం మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో పైలెట్ రోహిత్ రెడ్డి మున్సిపల్ పరిధిలోని 1వ, 25వ వార్డులో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నాగలక్ష్మికి మద్దతుగా ఇంటింటా ప్రచారం నిర్వహించారు.వార్డులోని పలువురు ముఖ్య నాయకులు, సామాజిక వేత్తలు, ప్రభావవంతమైన కుటుంబాల నివాసాలకు వెళ్లి నాగలక్ష్మికి ,బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి అయిజాజ్ తల్లి నసీరా భానుకు ఓ అవకాశం ఇవ్వాలని కోరారు.ఈ సందర్భంగా పైలెట్ రోహిత్ రెడ్డి మాట్లాడుతూ, బీఆర్ఎస్ పాలనలో తాండూరు పట్టణానికి జరిగిన అభివృద్ధి పనులు, అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు గుర్తు చేశారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని, వార్డును అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లగల నాయకురాలిగా నాగలక్ష్మి నిలుస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. రాబోయే మున్సిపల్ పాలనలో ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేయాలంటే బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించడం అవసరమని ఓటర్లను కోరారు.1వ వార్డు ప్రజలు అభివృద్ధి, సంక్షేమం కొనసాగాలంటే నాగలక్ష్మికి తమ అమూల్యమైన ఓటు వేసి ఆశీర్వదించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.1 వ వార్డు కాంగ్రెస్ పార్టీ కి చిందిన మట్టి శాంతు, అశోక్ మరియు పలువురు మైనారిటీ మహిళలు ఈరోజు పైలెట్ రోహిత్ రెడ్డి గారి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు.



# దీపనర్సింహులుకు మద్దతుగా ఆర్తి రెడ్డి ప్రచారం

- తాండూరు పట్టణంలో పురపోరు ఊపందుకుంది

**తాండూరు,పిబ్రవరి 7 నీలగిరి వార్త :**

ఓ వైపు భర్త నర్సింహులు బిఅరెస్ చైర్మన్ అభ్యర్థి 10వ వార్డ్ లో తనదైన శాలిలో ప్రచారంలో దూసుకుపోతున్నరు..భర్త అడుగుజాడల్లో సతీమణి దీప నర్సింలు కూడా 9వ వార్డ్ లో సొంతవాలే కాంగ్రెస్ పార్టీ నుండి ప్రత్యర్థులుగా ఉన్నప్పటికీ తమ ఇలాకగా ఉన్న సాయిపుర్ 9వ వార్డ్ లో ప్రచారంలో దూసుకుపోతున్నారు. మళ్ళీ 4వ సారి పట్లోళ్ల నర్సింహులు కుటుంభానికే ప్రజలు పట్టంకట్టే విదంగా సాయిపూర్ ప్రజల నుండి వస్తున్న స్పందనతో తిరుగులేని విదంగా భారీ మెజారిటీతో గెలుస్తమని ధీమా వ్యక్తం చేశారు.
ప్రచారపర్వంలో భాగంగా శనివారం 9వ వార్డ్ లో రోహిత్ రెడ్డి సతీమణి ఆర్తి రెడ్డి బిఅరెస్ పార్టీ కారు గుర్తు కు ఓటు వేసి దీప నర్సింహులుని గెలిపించాలని ఆమె ఇంటిఇంటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు.



# 12 వ వార్డులో జోరుగా కాంగ్రెస్ అభ్యర్థి నీరజ బాల్ రెడ్డి ప్రచారం

**తాండూరు,పిబ్రవరి 7 నీలగిరి వార్త:**

మున్సిపల్ పరిధిలోని 12వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి నీరజ బాల్ రెడ్డి ప్రచారం జోరుగా సాగుతోంది. శనివారం మున్సిపల్ ఎన్నికలో భాగంగా ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ గెలుపు ఖాయమని అన్నారు. అధికారపార్టీ కాంగ్రెస్కు ఓటు వేసి గెలుపిస్తే మరింత అభివృద్ధి జరుగుతుందని అన్నారు. కాంగ్రెస్ రెండేళ్ల పాలనలో ఇంటింటికి సంక్షేమ పథకాలు అందజేయడం జరిగిందన్నారు.



# సీఎం సభకు తాండూర్ కాంగ్రెస్ నాయకులు

**తాండూరు,పిబ్రవరి 7 నీలగిరి వార్త :**

సీఎం సభకు తాండూర్ కాంగ్రెస్ నాయకులు భారీగా తరలి వెళ్లారు. శనివారం తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో పరిగిలో జరిగే ప్రజాపాలన – ప్రగతి బాట సి ఎం సభకు తాండూర్ మున్సిపల్ పరిధిలో 36 వార్డుల నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు భారీ సంఖ్యలో బయలుదేరి వెళ్లారు.




# బిజెపి ప్రభుత్వ కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

- సిఐటియు కుత్బుల్లాపూర్ మండల కన్వీనర్ కీలుకాని లక్ష్మణ్..

**నీలగిరివార్త ప్రతినిధి**

**(టి. రమేష్ ) కుత్బుల్లాపూర్:**

ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని చేయాలని జీడిమెట్ల పారిశ్రామిక ప్రాంతం షాపూర్ నగర్ లో సిఐటియు ఆధ్వర్యంలో కరపత్రాల పంపిణీకార్యక్రమంలో పాల్గొన్న సిఐటియు కుతుబుల్లాపూర్ మండల కన్వీనర్ కీలుకాని లక్ష్మణ్ మాట్లాడుతూ 2026 ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు కేంద్ర బిజెపి ప్రభుత్వ అనుకూల కార్మిక సంస్థ బిఎంఎస్ మినహా మిగిలిన కేంద్ర కార్మిక సంఘాలు సమ్మెను బలపరుస్తూ గ్రామీణ బందుకు వ్యవసాయ కార్మిక సంఘాలు సంయుక్త కిసాన్ మోర్చా సన్నద్ధమవుతున్నాయని కేంద్రంలో బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్పొరేట్ అనుకూల ప్రభుత్వం విధానాలపై కార్మిక వర్గం తిరుగుబాటు ప్రారంభమైందని మారుతున్న పరిస్థితుల కనుగుణంగా కార్మికులకు భద్రత కల్పించేలా కార్మిక చట్టాలలో మార్పులు చేయాలని చాలా కాలంగా కేంద్ర కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తున్నాయని దీనికి విరుద్ధంగా 29 కార్మిక చట్టాలను రద్దు చేసి వీటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్ లను తీసుకొచ్చిందని కొత్త చట్టాలలో ఎనిమిది గంటలకు మించి పని చేయించుకునే దానికి అనుమతి ఇచ్చే విధంగా ఎట్టి చాకిరి చేసే బానిసలుగా కార్మికులను తయారు చేయడమే ఈ కొత్త చట్టాల లక్ష్యమని ఇవన్నీ కార్పొరేట్ సంస్థలకు పెద్దపెద్ద పారిశ్రామికవేత్తలకు అడ్డగోలు



లాభాలు పెంచుకోవడానికి చట్టం చేయడమేనని అందుకే కేంద్ర కార్మిక సంఘాలు వివిధ జాతీయ ఫెడరేషన్లు రైతు సంఘాలు వ్యవసాయ కార్మిక సంఘాలు సంయుక్తంగా ఈ విధానాలను మార్చుకోవాలని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తూ ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు సిద్ధ అయ్యాయని ఇది కేవలం కార్మికులు ఉద్యోగులు రైతులకు మాత్రమే పరిమితం కాదు మొత్తం దేశ ప్రజల ప్రయోజనాల రక్షణ కోసం జరుగుతున్న సమ్మె అని ఈ సమ్మెలో జీడిమెట్ల పారిశ్రామిక ప్రాంతంలో ఉన్న కార్మికులు అధిక సంఖ్యలో సమ్మెలో పాల్గొని కొత్త చట్టాలను రద్దు చేసేదాకా పోరాడాలని అన్నారు ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు కే శీను నర్సింలు ఆంజనేయులు సురేష్ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు .

# గెలుపే లక్ష్యంగా బిజేపీ అభ్యర్థి సాహు శ్రీలత

- జోరుగా ఇంటింటి ప్రచారం

**తాండూరు,జనవరి 7 నీలగిరి వార్త:**

గెలుపే లక్ష్యంగా బిజేపీ అభ్యర్థి సాహు శ్రీలత జోరుగా ఇంటింటి ప్రచారం చేపట్టారు. శనివారం 24వ వార్డులో సాహు శ్రీలత లక్ష్మి కాంత్ ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికలలో బీజేపీ జెండా ఎగుర వేయడం ఖాయమన్నారు. ఎన్నికల్లో బిజేపీ పార్టీ ని ఆదరించి ఓటు వేయండని కోరారు. గత ఐదేళ్లలో వార్డులో ఎన్నో అభివృద్ధి పనులు చేయించడం జరిగిందని అన్నారు. మరో సారి వార్డు ప్రజలు బీజేపీ పార్టీని ఆదరించి గెలుపిస్తే మరింత అభివృద్ధి చేయించి చూపిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# 13వ వార్డు లో బిఆర్ఎస్ జెండా ఏగుర వేస్తాం

- ఇంటింటి ప్రచారం చేసిన మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విట్టల్ నాయక్

**తాండూరు,పిబ్రవరి 7 నీలగిరి వార్త:**

మున్సిపల్ 13వ వార్డు లో బిఆర్ఎస్ జెండా ఏగుర వేస్తాం అని మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విట్టల్ నాయక్ అన్నారు. శనివారం 13వ వార్డు లోఇంటింటి ప్రచారం చెప్పట్టారు. వార్డులో బిఆర్ఎస్ ఎన్నికల ప్రచారం జోరుగా కొనసాగుతుంది. ఈ విట్టల్ నాయక్ మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల్లో అత్యధిక సీట్లు సాధించడం ఖాయం అన్నారు. కాంగ్రెస్ రెండేళ్ల పాలనలో చేసింది శూన్యమే అని ఆరోపించారు. ఈ సారి పైలెట్ రోహిత్ రెడ్డి ఆధ్వర్యంలో మున్సిపల్ ఎన్నికల్లో గులాబీ జెండా ఎగుర వేయడం పక్కా అని ధీమా వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరు కారు గుర్తుకు ఓటు వేసి బిఆర్ఎస్ అభ్యర్థి సురేష్ నాయక్ ను అత్యధిక మెజార్టీతో గెలుపుంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ వరాల శ్రీనివాస్ రెడ్డి, బాబు, సురేష్ నాయక్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.





# ఘనంగా శ్రీ భ్రమరాంబ సమేత జ్యోతిర్లింగాల మహా పడిపూజా

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త..**

మాదాపూర్ లో ఘనంగా శ్రీ భ్రమరాంబ సమేత జ్యోతిర్లింగాల మహా పడి పూజా కార్యక్రమాన్ని మాదాపూర్ లోని కుమ్మరి బస్తి లో శనివారం ఘనంగా నిర్వహించారు.శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి జ్యోతిలింగం, శ్రీ గణపతి, శ్రీ సుబ్రహ్మణ్య స్వామి పూజా కార్యక్రమాలు శ్రీ ఆనందిచారి గురుస్వామి కరకమలములచే ఘనంగా నిర్వహిం చారు. ఈ యొక్క పూజ కార్యక్రమానికి అన్నదాత ప్రభువులు శ్యాములేటి దంపతులు చంద్రయ్య, లక్ష్మమ్మ అన్నదాత ప్రభువులుగా సేవలందించారు. ఈ పూజ కార్యక్రమానికి భక్తులు స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారని పూజ నిర్వాహకులు తెలిపారు. ఈ పూజ కార్యక్రమంలో శ్యామ్ లేటి రాజేష్ , శ్యామ్ లేటి అభిలాష్ ,యాదగిరి, గడ్డ కుమార్,భక్తులు స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొని ఆధ్యాత్మిక భావాన్ని పెంపొందించారు.

# కాంగ్రెస్ పార్టీ తోనే తాండూరు అభివృద్ధి

- ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

**తాండూరు,పిబ్రవరి 7 నీలగిరి వార్త :**

కాంగ్రెస్ పార్టీ తోనే తాండూరు అభివృద్ధి జరుగుతుందని ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మనోహర్ రెడ్డి అన్నారు. శనివారం తాండూరు మున్సిపల్ 08వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తలారి సాయప్ప కు మద్దతుగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ హస్తం గుర్తుపై ఓటేసి సాయప్పను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. తాండూర్ మున్సిపల్ లో కాంగ్రెస్ జెండా ఏగుర వేయడం ఖాయం అన్నారు. నాయకులు ముజేఫ్, అబ్దుల్ రాహుఫ్, సాయప్ప తదితరులు పాల్గొన్నారు.



# నేడు కేటీఆర్ రోడ్ షోను జయప్రదం చేయాలి

- తాండూరు మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి

**తాండూరు,పిబ్రవరి 7 నీలగిరి వార్త :**

తాండూరులో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రోడ్ షో జయప్రదం చేయాలని తాండూరు మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి అన్నారు. శనివారం ఆయన నివాసంలో పార్టీ నాయకులు, కౌన్సిలర్ అభ్యర్థులతో సమావేశం నిర్వహించారు.ఆదివారం ఉదయం 9:00 గంటలకు తాండూరు ఇందిరా చౌక్‌లో కార్యక్రమం ప్రారంభం అవుతుందన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. గ్రామాల నుండి కార్యకర్తలు తప్పకుండా హాజరు కావాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా తాండూరు మున్సిపల్‌ను బిఆర్ఎస్ పార్టీ కైవసం చేసుకోబోతున్నదని, అందరం కలిసి విజయానికి బాట వేదాం అని పైలెట్ రోహిత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో నాయకులు శ్రీశైలం రెడ్డి, రాజు గౌడ్, డాక్టర్ సంపత్ కుమార్, పట్లోళ్ల నర్సిములు, విట్టల్ నాయక్, శ్రీనివాస్ చారి, నరేందర్ గౌడ్, కోహిర్ శ్రీనివాస్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.








# దేవరకొండ మున్సిపాలిటీలో కాంగ్రెస్ విజయం ఖాయం

- అభివృద్ధి, సంక్షేమం, ప్రజల గౌరవం
- కాంగ్రెస్ పాలనతోనే సాధ్యం
- ప్రజల నమ్మకమే మా బలం
- ప్రజల ఆశయాలే మా మార్గదర్శకం

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ మున్సిపాలిటీ ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దడం కోసం తాను కృషి చేస్తానని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు.రాష్ట్ర మున్సిపాలిటీ ఎన్నికల్లో భాగంగా శనివారం దేవరకొండ పట్టణంలోని 20వ,వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు పున్న శైలజ వెంకటేశ్వర్లు గెలుపును ఆకాంక్షిస్తూ,స్థానిక నాయకులు, డిసిసి జిల్లా అధ్యక్షులు పున్న కైలాష్ నేత తో కలిసి ఇంటింటికి ఎన్నికల ప్రచారం నిర్వహించి,ఎన్నికల నమూనా బ్యాలెట్ లో మీ అమూల్యమైన ఓటు హస్తం గుర్తుపై వేసి అత్యధిక మెజారిటీతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఈ సందర్భంగా ఆయన స్థానిక ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ, దేవరకొండ పట్టణ అభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు, మౌలిక సదుపాయాల విస్తరణ, రహదారుల అభివృద్ధి, తాగునీరు, డ్రైనేజ్, పారిశుద్ధ్యం వంటి అంశాలపై స్పష్టమైన హామీలు ఇచ్చారు.

ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి వార్డులో సమగ్ర అభివృద్ధిని సాధిస్తుందని, ప్రజల ఆశీర్వాదంతో మరింత బలంగా ముందుకు సాగుతామని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ప్రజల నుంచి లభిస్తున్న విశేష స్పందన, ఆదరణ ఈ ప్రచారానికి మరింత ఉత్సాహాన్ని ఇచ్చాయి. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ, మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవరెడ్డి, శిరందాసు కృష్ణయ్య ,మాజీ కౌన్సిలర్ కడారి సంపూర్ణ నేతల శ్రీనివాస్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.



# ముచ్చర్ల ఫణి కుమార్ రెండవ వర్ధంతి పురస్కరించుకొని వృద్ధ ఆశ్రమంలో అన్నదానం

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ పట్టణంలోని వాసవి నగర్ కుచెందిన ముచ్చర్ల ఫణి కుమార్ కొద్ది కాలం క్రితం మృతి చెందారు. ఆయన రెండవ వర్ధంతిని పురస్కరించుకొని జ్ఞాపకార్థం వారి భార్య ముచ్చర్ల శ్రీలక్ష్మి, కుమారుడు వీరాజ్ కూతురు ప్రణవితో శనివారం దేవరకొండ పట్టణంలోని మహాలక్ష్మి మహిళా వృద్ధాశ్రమంలో వృద్ధులకు మధ్యాహ్నం భోజనాన్ని అందించారు. ఈ సందర్భంగా భార్య కుమారుడు కుమార్తె మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వృద్ధులకు అన్నదాన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని అన్నదానానికి మించిన దానం మరొకటి లేదని కీర్తిశేషులు ముచ్చర్ల ఫణికుమార్ ఆత్మకు శాంతి చేకూరాలని అన్నదానాలతో పాటు సేవా కార్యక్రమాలను చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బంధువులు మహాలక్ష్మి మహిళా వృద్ధాశ్రమం అధ్యక్షురాలు మాదిరెడ్డి సంధ్యారెడ్డి, మేనేజర్ పగిడిమర్రి జానకి లు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులను గెలిపించే దశగా పద్మశాలీలు ఏకం కావాలి





- నల్లగొండ డిసిసి అధ్యక్షుడు పున్న కైలాస్ నేత

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ పట్టణ మున్సిపల్ చైర్ పర్సన్ అభ్యర్థిగా పున్న శైలజ వెంకటేశ్వర్లను ప్రకటించడంతోటే విజయం ఖాయమైందని విజయోత్సవానికి సన్నద్ధం కావాలని నల్లగొండ డిసిసి అధ్యక్షులు పున్న కైలాస్ నేత అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా దేవరకొండ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ పద్మశాలి కౌన్సిలర్ అభ్యర్థుల గెలుపు కోసం పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో స్థానిక విష్ణు ఫంక్షన్ హాల్ లో సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ నలగొండ డిసిసి అధ్యక్షుడు పున్న కైలాస్ నేత హాజరైనారు. పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షుడు 18వ, వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఉప్పల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ రాజ్యాధికారం దిశగా పద్మశాలీలు అడుగులు వేస్తున్నారని రాజ్యాధికారం ద్వారా గుర్తింపు వస్తుందని వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడం కోసం పద్మశాలి సమాజం ఒక్కతాటిపై నిలవాలని తెలిపారు. దేవరకొండ పట్టణ మున్సిపల్ చైర్పర్సన్ అవకాశాన్ని పద్మశాలీలకు కల్పించిన కాంగ్రెస్ పార్టీకి కృతజ్ఞతలు తెలియజేస్తూ దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ నాయకత్వాన్ని తమ సమాజం గుర్తుంచుకుంటుందని తెలిపారు. 20 స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ విజయం తథ్యమని విజయంలో ఎమ్మెల్యే పాత్ర స్పష్టంగా కనిపిస్తుంది అని తెలిపారు. ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ మాట్లాడుతూ దేవరకొండ పట్టణాన్ని అభివృద్ధి పరచడంలో నా పాత్రతోపాటు పున్న శైలజ వెంకటేశ్వర్ల పాత్ర ఉంటుందని అన్ని వర్గాలను సమీకరించి బీసీ వర్గానికి చెందిన మహిళ అభ్యర్థి మీ పద్మశాలి బిడ్డ సోదరి అవకాశం కల్పించినట్లు తెలిపారు . ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పున్న వెంకటేశ్వర్లు, మాజీ మున్సిపల్ చైర్మన్ అలంపల్లి నరసింహ, పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షుడు ఉప్పుల శ్రీనివాస్, చేనేత ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు రాపోలు వీర మోహన్, ఉపాధ్యక్షులు చెరుకు మల్లయ్య నలగొండ జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షుడు పుట్ట బత్తుల సత్యనారాయణ ,మాజీ పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షుడు శిరందాసు కృష్ణయ్య, వనం చంద్రమౌళి, ఏలే యాదయ్య, పగిడిమర్రి సత్యమూర్తి, పగిడిమర్రి రఘురాములు ,గాజుల మురళి, చేరిపల్లి బాలరాజు, గుర్రం నిరంజన్, పగిడిమర్రి విశ్వం, ముసిని అంజన్, అంకం చంద్రమౌళి, చిలివేరు చంద్రమౌళి, పులిపాటి సన్నీ, పున్న శ్రీనివాస్, పగిడిమర్రి నాగరాజు, గాజుల వినయ్, ముసిని అంజిబాబు, వనం శ్రీను, పులిజాల శ్రీనివాసులు ,పులిజాల ఆదిత్య, పట్టణ పద్మశాలి మహిళా సంఘం అధ్యక్షురాలు చేరిపల్లి జయలక్ష్మి, ప్రధాన కార్యదర్శి గంజి యాదమ్మ, కోశాధికారి సంగిశెట్టి జోత్స్న, పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు కార్యదర్శి కోశాధికారి తో పాటు మహిళా సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక ట్రాక్టర్ పట్టివేత

**మద్దిరాల నీలగిరి వార్త ఫిబ్రవరి 8**

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం మద్దిరాల మండల కేంద్రంలో అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ పట్టుకోవడం జరిగింది మండల పరిధిలో ని గోరంట్ల స్టేజి వద్ద శనివారం ఉదయం 11 గంటలకు జాజిరెడ్డిగూడెం నుండి గోరెంట్లకు శీలం లక్ష్మయ్య జాజిరెడ్డిగూడెం అనే అతను తన యొక్క సొంత ట్రాక్టర్ నంబర్ ౧+ 29 1616 లో ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తీసుకొస్తుండగా స్థానిక పోలీసులు పట్టుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై వీరన్న తెలిపారు ఎవరైనా ప్రభుత్వం అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తే చట్ట పరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.



# బిజెపి కౌన్సిలర్ అభ్యర్థులను గెలిపించాలి

- బిజెపి రాష్ట్ర నాయకులు సంకినేని వెంకటేశ్వరరావు

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

మున్సిపాలిటీ ఎన్నికల సందర్భంగా పట్టణంలోని 17 వ వార్డులో మాజీ శాసనసభ్యులు సంకినేని వెంకటేశ్వరరావు బిజెపి అభ్యర్థి కుంచం మహేశ్వరి సురేష్ తరఫున ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సంకినేని మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ బలహీన వర్గాలకు చెందినవారికి బిజెపి టికెట్ ఇవ్వడం జరిగిందని, వార్డు ప్రజలు కుంచం మహేశ్వరి సురేష్ ను గెలిపించాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ కుటుంబం వేలకోట్ల అవినీతి పాల్పడిందని, అలాగే కాంగ్రెస్ కూడా అవినీతిమయంగా మారిందని అన్నారు. సూర్యాపేట మున్సిపాలిటీ లో 2014 తరువాత పెద్దఎత్తున అవినీతి జరిగిందని అన్నారు. దేశం కోసం ధర్మం కోసం పనిచేసే బిజెపి కి ఓటు వేసి గెలిపించాలని చెప్పారు. కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం అనేక పథకాలు తీసుకొచ్చిందని, ఉజ్వల గ్యాస్ పథకం కింద ఉచితంగా గ్యాస్ సిలిండర్ ల పంపిణీ చేసిందని, కరోనా సమయంలో ప్రజలందరికీ మూడు సార్లు వ్యాక్సిన్ లను ఉచితంగా ఇచ్చిందని, కరోనా నుంచి ఇప్పటివరకు ప్రతి నెల 5 కిలోల రేషన్ బియ్యం కేంద్రం ఉచితంగా ఇస్తుందని ఆయన అన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం జాతీయ రహదారుల నిర్మాణం చేస్తుందని,అవసరమైన చోట సర్వీస్ రోడ్లు, అండర్ పాస్ ల నిర్మాణం చేస్తున్నారని అన్నారు. ఉజ్వల పథకం ద్వారా పేదలకు ఉచితంగా గ్యాస్ సిలిండర్ ల పంపిణీ చేశామని చెప్పారు. నరేంద్ర మోడి ప్రభుత్వం అంగన్ వాడి కేంద్రాలకు పౌష్టికాహారం అందజేస్తుందని, గ్రామీణ ప్రాంతాలలో రోడ్ల నిర్మాణం, ఉపాది హామి పథకం ద్వారా పేదలకు వంద రోజుల పాటు పని కల్పిస్తుందని అన్నారు. మున్సిపాలిటీ లలో అమృత్ పథకం ద్వారా పార్కుల నిర్మాణానికి నిధులు ఇస్తుందని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో మౌలిక వసతుల కల్పన కు కేంద్రం నిధులు ఇస్తుందని అన్నారు. గతంలో ఎన్ డి ఎ హాయంలో జుట్టుకొండ సత్యనారాయణ మున్సిపల్ చైర్మన్ గా ఉన్నప్పుడు సూర్యాపేటలో అద్భుతమైన అభివృద్ధి జరిగిందని ఆయన చెప్పారు. అంబేద్కర్ నగర్ లో ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం చేశామని చెప్పారు. ఈ సమావేశంలో పెద్దసంఖ్యలో వార్డు ప్రజలు పాల్గొన్నారు.



# ప్రచారంలో దూసుకుపోతున్న 20 వార్డు కౌన్సిలర్ అభ్యర్థి

- చికెన్ కొడుతూ ప్రచారాన్ని నిర్వహిస్తున్న పున్న శైలజ వెంకటేశ్వర్లు

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ పట్టణంలోని 20 వార్డు కౌన్సిలర్ అభ్యర్థి పున్న శైలజ వెంకటేశ్వర్లు ఓటర్లను ఆకర్షించడంలో భాగంగా విన్నతంగా ప్రచారాన్ని చేపట్టారు. స్థానిక ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ డిసిసి అధ్యక్షులు పున్న కైలాస్ నేత తో కలిసి చికెన్ సెంటర్లో ఓటర్లను కలిసి చికెన్ కొనుగోలుదారులకు అందిస్తూ విన్ను తంగా ప్రచారాన్ని శనివారం చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ డిసిసి అధ్యక్షులు పున్న కైలాస్ నేత మాట్లాడుతూ వార్డులోని అన్ని వర్గాల ప్రజలతోపాటు వ్యాపారస్తులను ఓటు వేయమని అభ్యర్థిస్తూ వాళ్ళ యొక్క వ్యాపార అభివృద్ధిని అడిగి తెలుసుకున్నారు. ఈ ప్రచారంలో మాజీ సర్పంచ్ పున్న వెంకటేశ్వర్లు, డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి, గుర్రం నిరంజన్ లు ఉన్నారు.



# డాక్టర్ పోటు పుల్లయ్య స్మారక వివేకానంద వైద్యశాల ఆధ్వర్యంలో“

కొక్కిరేణి గ్రామంలోఉచిత క్యాన్సర్“కంటి పరీక్షలశిబిరాన్నిప్రారంభించిన తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ కె లక్ష్మణ్

- గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావడం ఎంతో అవసరం
- హైకోర్టు ప్రధానన్యాయమూర్తి జస్టిస్ కె లక్ష్మణ్

**మునగాల ప్రతినిధి నీలగిరి వార్త:**

**ఫిబ్రవరి 07**

మునగాల:మండల పరిధిలోని కొక్కిరేణి గ్రామంలో గ్రామ ప్రజల ఆరోగ్య సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని డాక్టర్ పోటు పుల్లయ్య స్మారక వివేకానంద వైద్యశాల ఆధ్వర్యంలో, ఈసీ రామ్మూర్తి హెల్త్ ఫౌండేషన్ సహకారంతో ఉచిత క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు మరియు కంటి పరీక్షలపై అవగాహన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ కే.లక్ష్మణ్ పాల్గొని జ్యోతి ప్రజ్వలనచేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావడం ఎంతో అవసరమని, ముఖ్యంగా క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తించడం ద్వారా ప్రాణాలను కాపాడవచ్చని తెలిపారు. ఇలాంటి ఉచిత ఆరోగ్య శిబిరాలు ప్రజల్లో అవగాహన పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు.అలాగే, కొక్కిరేణి గ్రామంలో ఇంతటి మహత్తరమైన సేవా కార్యక్రమాన్ని చేపట్టిన డాక్టర్ పోటు పుల్లయ్య స్మారక వివేకానంద వైద్యశాల నిర్వాహకులు మరియు ఈసీ రామ్మూర్తి హెల్త్ ఫౌండేషన్ సభ్యులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. గ్రామీణ ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో ముందుకు వస్తున్న సేవా సంస్థలను ప్రభుత్వం కూడా ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు.






ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ డా. పిడెం వెంకటరమణ, ఎక్కా చంద్రశేఖర్, సోమలత, ఇతర రాజకీయ ప్రముఖులు,వైద్య సిబ్బంది,గ్రామ పెద్దలు మరియు గ్రామప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.కార్యక్రమం ద్వారా అనేక మంది గ్రామస్తులుఆరోగ్య పరీక్షలుచేయించుకొని అవసరమైన సూచనలు పొందారు. ఈకార్యక్రమం గ్రామ ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన పెంపొందించడంలో ఎంతో

# ప్రాంతీయ వైద్యశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ పట్టణంలోని ప్రాంతీయ వైద్యశాలను నల్గొండ జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రి సూపర్డెంట్ రవి ప్రకాష్ తో కలిసి రోగుల వార్డును పరిశీలించి వారితో మాట్లాడారు. ఆసుపత్రి పరిశుభ్రత వైద్యం మందులు పంపిన పై ఆరా తీశారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు సత్వరం వైద్యం అందించాలని వైద్యులు సమయపాలన పాటించాలని సూచించారు. కలెక్టర్ వెంట దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి ,వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.



# జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ పట్టణంలోని మున్సిపాలిటీ ఎన్నికలలో భాగంగా ఈనెల 11న జరగనున్న ఎన్నికల పోలింగ్ కు సంబంధించి పోస్టల్ బ్యాలెట్ లను నల్లగొండ జిల్లా కలెక్టర్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పురపాలక సంఘం ఎన్నికలలో భాగంగా జిల్లా కలెక్టర్ బి .చంద్రశేఖర్ నల్లగొండ రిటర్నింగ్ అధికారి దేవరకొండ పురపాలక కార్యాలయంలో శనివారం ఆకస్మిక తనిఖీ చేసినారు. తనిఖీలో భాగముగా పోస్టల్ బ్యాలెట్ యొక్క వివరములు దాని యొక్క ప్రక్రియను పరిశీలించినారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి , డీఎస్పీ శ్రీనివాస్ రావు ,తహశీల్దార్ మధుసూదన్ రెడ్డి, దేవరకొండ మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్, దేవరకొండ సంబందిత సిబ్బంది హాజరైనారు.




# యూరియా పంపిణీలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం

- యాప్ అమలును తక్షణమే ఎత్తివేయాలి. రైతులకు సరిపడా యూరియా పంపిణీ చేయాలి. బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఉడుం కృష్ణ

**మునగాల ప్రతినిధి నీలగిరి వార్త: ఫిబ్రవరి6**

మునగాల:రాష్ట్రరైతాంగానికి సరిపడే యూరియా పంపిణీ చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఉడుం కృష్ణ అన్నారు, శుక్రవారం మండల కేంద్రంలోని స్థానిక పార్టీ కార్యాలయం నందు నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ,ప్రస్తుత వేసవి సీజన్లో రైతాంగానికి కావాల్సిన యురియాని పంపిణీ చేయకుండా నూతనంగా యాప్ ద్వారా బుక్ చేసుకున్న రైతులకు మాత్రమే యూరియా పంపిణీ చేస్తామన్న రాష్ట్ర ప్రభుత్వ సరికొత్త నిర్ణయంతో క్షేత్రస్థాయిల రైతాంగం ప్రతినిత్యం అవస్థలు పడుతున్నారని ఆయన అన్నారు, రైతులు తమ పంట పొలాలను వదిలిపెట్టి రెండు కట్టల యూరియా కోసం ఎరువుల షాపులు, సొసైటీల చుట్టూ తిరుగుతూ హరిగోసలు పడుతున్నారని కావున తక్షణమే యాప్ ద్వారా యూరియా బుకింగ్ చేసిన వారికి మాత్రమే యూరియా కట్టలు అందిస్తామనే రాష్ట్ర ప్రభుత్వ సరికొత్త నిర్ణయాన్ని తక్షణమే వెనక్కి తీసుకోవాలన్నారు, పట్టాదారు పాసుపుస్తకంతో సంబంధం లేకుండా పంట పండించే ప్రతి రైతు భూమికి ఎలాంటి షరతులు లేకుండా సరిపడా యూరియా పంపిణీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈసమావేశంలో పార్టీనాయకులు ఎల్ పి రామయ్య, గురుమూర్తి, తదితరులు పాల్గొన్నారు.




# భార్య వివాహేతర సంబంధం మనస్థాపంతో భర్త ఆత్మహత్య

**మర్రిగూడ, నీలగిరి వార్తా ప్రతినిధి, ఫిబ్రవరి 7:**

భార్య వివాహేతర సంబంధమును చూడలేక భర్త ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన నల్లగొండ జిల్లా మర్రిగూడ మండలం చర్లగూడ ప్రాజెక్టు నిర్మాణం ముంపు గ్రామమైన వెంకెపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని వెంకేపల్లితండాలో తేదీ 3న ,మంగళవారం జరిగింది. మర్రిగూడ పోలీసులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం... తండాకు చెందిన జటావత్ బాలాజీ, రజిత దంపతులు తండాలో ఉంటున్నారు. వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. అయితే రజిత స్థానికంగా విఓఏగా విధులు నిర్వహిస్తుండగా ఆమె భర్త బాలాజీ హైదరాబాద్ లో టాక్సీ నడుపుతూ అప్పుడప్పుడూ ఇంటికి వచ్చిపోయేవాడు. ఈ క్రమంలో అతని భార్య అదే తండాకు చెందిన వరుసకు మరిది అయిన ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న జటావత్ హాథీరామ్ తో గత కొన్ని నెలలుగా వివాహేతర సంబంధం పెట్టుకున్నట్లు తెలిపారు. ఇదే విషయమై గతంలో రెండు, మూడుసార్లు పెద్దల సమక్షంలో హెచ్చరించినట్లు తెలిపారు. కాగా తన విధానం మార్చుకొని రజిత ఈనెల 2న, హాథిరామ్ తో సన్నిహితంగా ఉన్న విషయము కళ్లారా చూశాడన్నారు. ఈ ఘటనతో మనస్థాపం చెందిన బాలాజీ (35) ఈ నెల 3న,ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడన్నారు. ఆ విషయం గమనించిన తన కుమారుడు చరణ్ కేకలు వేయడంతో ఇరుగుపొరుగు వారూ వచ్చి కిందకు దింపి కోన ఊపిరితో ఉన్న బాలాజీని వెంటనే చికిత్స నిమిత్తము హైదరాబాదుకు హాస్పిటల్ తరలించారు. చికిత్స పొందుతూ ఆయన శనివారం మృతి చెందినట్లు తెలిపారు. ఈ ఘటనపై మృతుడి తమ్ముడు జటావత్ సాగర్ ఫిర్యాదు మేరకు రజిత, హాథిరామ్ లపై కేసు నమోదు చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం బాలాజీ శవాన్ని దేవరకొండ ప్రభుత్వాస్పత్రికి తరలించినట్లు మర్రిగూడ ఎస్ఐ ఎం కృష్ణారెడ్డి తెలిపారు. కాగా మృతుడికి ఒక కుమార్తె దీక్ష , కుమారుడు చరణ్ లు ఉన్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయుడు అయి ఉండి ఇటువంటి ఘటనకు పాల్పడిన జటావత్ హాథిరామ్ పై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.



# పురపోరులో దూసుకెళ్తున్న బీఆర్ఎస్, సీపీఐ(ఎం)

- మిత్రపక్షాలు బలపరిచిన అభ్యర్థులను బంపర్ మెజారిటీతో గెలిపించాలి
- 48, 44, 43, 42, 30, 31 వార్డుల్లో ప్రచారంలో పాల్గొన్న జూలకంటి రంగారెడ్డి, నల్లమోతు భాస్కర్ రావు

**నీలగిరి వార్త/ మిర్యాలగూడ/ ఫిబ్రవరి 7**

మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా మిర్యాలగూడ పట్టణంలో బీఆర్ఎస్, సీపీఐ(ఎం) పార్టీల మధ్య పొత్తు కుదిరింది. పురపోరులో బీఆర్ఎస్, సీపీఐ(ఎం) పార్టీలు దూసుకెళ్తున్నాయి. బీఆర్ఎస్, సీపీఐ(ఎం) పార్టీ నేతలు తమ వార్డు కౌన్సిలర్ అభ్యర్థుల గెలుపు కోసం ముమ్మర ప్రచారం నిర్వహిస్తున్నాయి. దీనిలో భాగంగా శనివారం మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు,జూలకంటి రంగారెడ్డి వారి ప్రచారాస్త్రాలను సిద్ధం చేసుకున్నారు. 48, 44, 43, 42, 30, 31వార్డుల్లో కౌన్సిలర్ అభ్యర్థులకు మద్దతుగా గడపగడపకు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా భాస్కర్ రావు మాట్లాడారు. 11న జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అఖండ విజయం సాధిస్తుందన్నారు. మిర్యాలగూడ పురపీఠంపై గులాబీ జెండా ఎగురవేస్తం. రానున్నది బీఆర్ఎస్ సర్కార్. రేవంత్ ప్రభుత్వం పట్ల అన్ని వర్గాల ప్రజల్లో తీవ్ర అసంతృప్తి ఉన్నది. ఆయన్ను గద్దె దింపే సమయం వచ్చింది. వార్డు ప్రజలు కాంగ్రెస్ కల్లబొల్లి మాటలకు తలొగ్గకుండా బీఆర్ఎస్, మిత్ర పక్షాల అభ్యర్థులను బంపర్ మెజారిటీ తో గెలిపించుకోవాలని కోరారు. వార్డుల అభివృద్ధి బీఆర్ఎస్ తోనే సాధ్యమవుతుందని అన్నారు. కార్యక్రమంలో యూసుఫ్, షోయబ్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.



# మహిళ సంఘం భవన నిర్మాణనికి శంకుస్థాపన

**గట్టుపల్, నీలగిరి వార్త ప్రతినిధి, ఫిబ్రవరి 7:**

గట్టుప్పల మండలం లోని అంతంపేట గ్రామంలో ఉపాధి హామీ నిధులతో మంజూరైన 10 లక్షల రూపాయల తో మహిళా సంఘం భవన నిర్మాణానికి స్థానిక సర్పంచ్ చందా శ్రీలత వెంకటేశం శనివారం భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో , సెక్రటరీ కె సైదులు , మరియు వార్డు మెంబర్లు గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# పోలంపల్లి పుల్లయ్యకు ఘననివాళులర్పించిన

- "బీసీసంక్షేమ సంఘంరాష్ట్రకార్యదర్శి గాలి శ్రీనివాస్ నాయుడు"
- "బీ.సీ.విద్యార్థి సంఘం జాతీయప్రధానకార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్ ......

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఫిబ్రవరి 7**

మునగాల: మండల పరిధిలోని కోదండరామాపురం గ్రామంలోఇటీవల బీ.సీ.విద్యార్థి సంఘంరాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలంపల్లి సుధాకర్ గౌడ్, తండ్రి పోలంపల్లి పుల్లయ్య అనారోగ్యంతో మరణించగా శనివారం నాడు చిన్న కర్మ సందర్భంగా బీ.సీ.సంక్షేమసంఘం రాష్ట్రకార్యదర్శి గాలి శ్రీనివాస్ నాయుడు, బి.సి.విద్యార్థిసంఘం జాతీయ ప్రధానకార్యదర్శి పచ్చిపాల రామకృష్ణయాదవ్, పూలదండవేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా పోలంపల్లి సుధాకర్ గౌడ్ ను పరామర్శించి ధైర్యం నింపారు, పోలంపల్లి పుల్లయ్య, ఆశయాల కోసం పనిచేస్తామని అన్నారు,ఈకార్యక్రమంలో బీసీ నాయకులు పోలంపల్లి వీరేంద్ర గౌడ్,గిరిజన సంఘంనాయకులు బర్మావత్ సీతారాంసింగ్ నరేష్, సతీష్, ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.



# మర్రిచెట్టు తండా వివో భవనానికి శంకుస్థాపన చేసిన సర్పంచ్

- దేవరకొండ ఎమ్మెల్యే ఆదేశాల మేరకు శంకుస్థాపన

**దేవరకొండ నీలగిరి వార్త**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి గ్రామపంచాయతీలో వివో భవనాలను నిర్మించి మహిళా ఆర్థిక బలోపేతానికి కృషి చేస్తుందని మర్రిచెట్టు తండా సర్పంచ్ నేనావత్ గీత జై లాల్ అన్నారు. శనివారంమర్రిచెట్టు తండాలోని గ్రామపంచాయతీలో వివో భవనానికి కు కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ గీతా జై లాల్ మాట్లాడుతూ దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఆదేశాల మేరకు శంకుస్థాపన చేయడం జరిగిందని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నేనావత్ గీత జైలాల్ , ఉప సర్పంచ్ బాలాజీ నాయక్ , వార్డ్ మెంబర్ , మా తండా బావోజీలు, మాజీ సర్పంచ్ శ్రీను నాయక్ సూర్య శ్రీకాంత్ పాల్గొన్నారు.



# సొంత ఊరుకు కొంత ఉపకారం

- గడ్డం నాగలింగమ్మ, లక్ష్మయ్య జ్ఞాపకార్థం"
- ప్రథమచికిత్సశిబిరాన్ని ప్రారంభించిన గ్రామసర్పంచ్
- బొల్లం యమునా లింగరాజు

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఫిబ్రవరి 7**

మునగాల:మండలపరిధిలోని జగన్నాథపురం గ్రామప్రజల ఆరోగ్య సంక్షేమమే లక్ష్యంగా గడ్డం నాగలింగమ్మ, లక్ష్మయ్య జ్ఞాపకార్థం ప్రథమ చికిత్స శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని గడ్డం వెంకటేశ్వర్లు, కళావతి ఆధ్వర్యంలో విజయవంతంగా ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు శిబిరాన్ని సద్వినియోగం చేసుకొని వైద్య సేవలు పొందారు. వైద్యులు రక్తపోటు, షుగర్, సాధారణ ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన సూచనలు అందించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సర్పంచ్ యమునా లింగరాజు, ఉపసర్పంచ్ వర్ధనాల మల్లికార్జున్ హాజరై మాట్లాడుతూ, ఇలాంటి సేవా కార్యక్రమాలు గ్రామాభివృద్ధికి ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. నిర్వాహకులను అభినందించి భవిష్యత్తులో మరిన్ని సేవాకార్యక్రమాలుచేపట్టాలని ఆకాంక్షించారు. ఈశిబిరం గ్రామప్రజలకు ఎంతో ఉపయోగకరంగా నిలిచిందని పాల్గొన్న వారు హర్షం వ్యక్తం చేశారు,ఈకార్యక్రమంలో ఎస్ కే ఖాదర్, గౌస్, నాగుల్ మీరా, భాస్కర్, నరేష్, ఎల్లావుల మల్లయ్య,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.




# 45 వ వార్డు కౌన్సిలర్ గా కాంగ్రెస్ పార్టీ అభ్యర్ది పెద్దిరెడ్డి ఉపేంద్ర కృష్ణ ను గెలిపించాలి

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

సూర్యాపేట మున్సిపాలిటీలో 45 వార్డు నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పెద్దిరెడ్డి ఉపేంద్ర కృష్ణ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. శనివారం సూర్యాపేట పట్టణంలోని ఎంజి రోడ్ గాంధి విగ్రహం వద్ద జరిగిన ప్రచార ర్యాలి లో మాట్లాడుతూ ఉన్నత విద్యవంతురాలు, స్థానికురాలు ఉపేంద్ర కృష్ణ ని కౌన్సిలర్ గా గెలిపిస్తే వార్డు ప్రజలకు మేలు జరుగుతుందని తెలిపారు. పెద్దిరెడ్డి ఉపేంద్ర కృష్ణకు వార్డులో ఉన్న సమస్యలపై అవగాహన ఉందని అన్నారు. వార్డు లో రోడ్లు, డ్రయినేజి ల నిర్మాణం, కొత్త వారికి పెన్షన్ లు ఇస్తామని అన్నారు. వార్డు లో బి ఆర్ ఎస్ హయాంలో ఎటువంటి అభివృద్ధి జరగలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనుములపురి రవి, కాంగ్రెస్ పార్టీ మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు అనురాధ ప్రగడ కిషన్ రావు, బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తండు శ్రీనివాస్ యాదవ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పెద్దిరెడ్డి రాజా, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, నేరెళ్ల మధు, బెంజారపు రమేష్ గౌడ్ కుక్కడపు సాలయ్య తదితరులు పాల్గొన్నారు.



# చెస్ పోటీలో జిల్లాస్థాయికి ఎంపికైన ట్రినిటీ పాఠశాల విద్యార్థిని బంగారపు వేదశ్రీ

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఫిబ్రవరి 7**

మునగాల:కోదాడలోని బాలుర పాఠశాలలో ఇటీవల నిర్వహించిన సీఎం కప్ చెస్ విభాగంలోనియోజకవర్గస్థాయినుండి, జిల్లాస్థాయిపోటీలకు,ఎంపికైన మునగాల లోని ట్రినిటీ స్కూలులో ఐదవ తరగతి చదువుతున్న బంగారపు వేదశ్రీ జిల్లాస్థాయి పోటీలకు ఎంపికైనందుకు ఎంపీడీవో దీన్ దయాల్ రమేష్, ఎంఈఓ పిడతల వెంకటేశ్వర్లు, పిడి ఎస్.కె అన్వాజ్, ట్రినిటీ స్కూల్ ప్రిన్సిపాల్ జాకబ్ రాజు, కరస్పాండెంట్ వనజ, ఉపాధ్యా యులు బృందం,గ్రామ ప్రజలు,ఆమె ను అభినందించారు.



# ఏవో కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న పార్టీ శ్రేణులు, రైతులు 2 ఏవోకు వినతిపత్రం అందిస్తున్న రైతులు, నాయకులు

- రైతులకు గుదిబండగా మారిన ఫెర్టిలైజర్ యాప్ ను తక్షణమే రద్దు చేయాలి
- ఏవో కార్యాలయం ఎదుట సిపిఐ(ఎం) ధర్నా

**నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం.**

ప్రభుత్వం రైతులకు అందిస్తున్న యూరియా పంపిణీలో గుదిబండగా మారిన ఫెర్టిలైజర్ యాప్ విధానాన్ని తక్షణమే రద్దు చేయాలని సిపిఐ(ఎం) మండల కార్యదర్శి కె.వి.రామిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. యూరియా పంపిణీలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శనివారం స్థానిక మండల వ్యవసాయ కార్యాలయం( రైతు వేదిక) ఎదుట సిపిఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు యూరియా పంపిణీలో ఆన్లైన్ విధానంలో భాగంగా చేపట్టిన ఫెర్టిలైజర్ యాప్ వల్ల రైతుల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంత రైతులకు చదువు లేకపోవడంతో పాటు స్మార్ట్ ఫోన్ లేకపోవడం వంటి అనేక సమస్యలతో ప్రభుత్వం అందిస్తున్న యూరియా కట్టలు అందక అవస్థలు పడుతున్నారన్నారు. రైతులు యూరియా కొనుగోలు కోసం ఫర్టిలైజర్ యాప్ ని ఉపయోగించి వ్యవసాయం చేయలేకపోతున్నారన్నారు. వ్యవసాయం పనులలో నిత్యం బిజీగా ఉండే రైతులు చేసే పని మానుకొని యూరియా కోసం వ్యవసాయ కార్యాలయాలు, అధికారుల చుట్టూ రోజుల తరబడి తిరగాల్సిన దుస్థితి ఏర్పడిందని అన్నారు. ఈ నేపథ్యంలో రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని పట్టాదారు పాస్ పుస్తకాల ఆధారంగా రైతులందరికీ యూరియా అందించాలని డిమాండ్ చేశారు. బోదులబండ, మంగ్రాజుపల్లి గ్రామాల్లో గత రెండు రోజుల్లోనే 450 కట్టలు ఆన్లైన్ బుకింగ్ చేశారని, చదువు లేని, స్మార్ట్ ఫోన్ లేని సాధారణ రైతులు వ్యవసాయం చేయాలంటే యూరియా కట్టలు ఎక్కడి నుంచి తేవాలో ప్రభుత్వం చెప్పాలని డిమాండ్ చేశారు. మండలంలోని రైతు వేదిక క్లస్టర్ యూనిట్ గా యూరియా అవసరమైన రైతులందరి పేర్లు నమోదు




చేసి సకాలంలో సరిపడా యూరియా అందించాలని ప్రభుత్వాన్ని అధికారులను కోరారు. రైతు సంఘం నాయకులు రచ్చ నరసింహారావు మాట్లాడుతూ గత యాసంగిలో రైతులు సాగు చేసిన ధాన్యానికి ప్రభుత్వం బోనస్ చెల్లించక పోవడంతో అవస్థలు పడుతున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి యూరియా పంపిణీలో రైతుల ఇబ్బందులను తొలగించాలని, పెండింగ్ బోనస్ బిల్లులను చెల్లించాలని, రైతు భరోసా అందించాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో పార్టీ నాయకులు, రైతులు కట్టెకోల వెంకటేశ్వర్లు, మోటాపురం సర్పంచ్ ఏలూరి రామారావు రాజేశ్వర పురం ఉపసర్పంచ్ రాసాల నవీన్, బలుసు ప్రమీల, పెద్దిరాజు నరసయ్య, దుగ్గి నరసింహారావు, ఏటుకూరి రామారావు, అడపాల వెంకటరమణ, దుగ్గి వెంకటేశ్వర్లు, లింగనబోయిన కొండలు, మహేశ్వర నాగేశ్వరరావు, కొత్తూరు వెంకటాచారి, పోతనబోయిన పెరుమాళ్ళు, పెదపాక మల్లేశ్వరరావు, ఎలమద్ది లెనిన్, కూరపాటి ప్రసాద్, పొన్నం శివరాజు, పెదపాక నారాయణ, ఎర్రబోయిన గంగయ్య, వాసంశెట్టి నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణా రైతులకు శాపంగా మారిన యూరియా

- బీజేపీ మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్

**నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం**

ఖమ్మం జిల్లా నెలకొండపల్లి మండల కేంద్రం లో సరిపడ్డ యూరియా తెలంగాణాకు కేటాయించినప్పటిపీకి రాష్ట్ర ప్రభుత్వం రైతులకు యూరియా పట్ల అనేక ఇబందులు గురించేస్తుందని బిజెపి నెలకొండపల్లి మండల అధ్యక్షులు పాగర్తి సుధాకర్ ఆవేదన వ్యక్తం చేశారు. నేలకొండపల్లి శనివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ....రాష్ట్ర ప్రభుత్వం పేద రైతులను మోసం చేస్తుందని అన్నారు, యాప్ ద్వారా అనేక షరతులు పెట్టి వారి జీవితాలతో ఆడుకుంటుందని అన్నారు, యూరియా ఇప్పటికైనా సహకార సంఘాల ద్వారా ఇవ్వడం వల్ల ప్రభుత్వం, సహకార సంఘాలు బలోపేతం అవుతుందని అన్నారు, ఫర్టిలైజర్ షాపులకు అనుమతించడం వల్ల పేద రైతులకు కేంద్ర ప్రభుత్వం నిర్దిదిష్టించిన రేటు కంటే అధికంగా వసూలు చేస్తున్నారని, అధికారులు చూసి చూడనట్టు ఉంటున్నారని, రాష్ట్ర ప్రభుత్వం రైతుల అగ్రహానికి గురికాక తప్పదని అన్నారు, రాష్ట్ర మంత్రివర్యులు దీనిపై స్పందించాలని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమం లో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి మల్లెబోయిన గోవిందరావు నాయకులు సయ్యద్ మోహినుద్దీన్, కందరబోయిన వెంకటరమణ, కొండా హర్షవర్ధన్, జెల్లా సురేష్, జోగుపర్తి నారాయణ రావు, తదితరులు పాల్గొన్నారు.




# పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత మొక్కలు నాటిన టీ డబ్ల్యూ జె ఎఫ్ ప్రెస్ క్లబ్ బృందం

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి ఫిబ్రవరి 7:**

పర్యావరణాన్ని కాపాడుకోవడం మనందరి కనీస బాధ్యత అని, వనజీవి రామయ్య స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని టిడబ్ల్యూజేఎఫ్ హెచ్ - 2843 యూనియన్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అంతోటి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. శనివారం నగరంలోని అర్బన్ పార్క్ (వేలుగుమట్ల)లో టిడబ్ల్యూజేఎఫ్ హెచ్2843 ప్రెస్ క్లబ్ అధ్యక్షతన ఘనంగా మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఫారెస్ట్ అధికారులు సిబ్బంది మరియు యూనియన్ బాధ్యులు సభ్యులు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. టి డబ్ల్యూ జే ఎఫ్ హెచ్-2843 జిల్లా అధ్యక్షులు సంతోష్ చక్రవర్తి, జిల్లా ప్రధాన కార్యదర్శి నానబాల రామకృష్ణ, కోశాధికారి అరవపల్లి నాగేష్ ముఖ్య ఆహ్వానం పలికారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అంతోటి శ్రీనివాస్ మాట్లాడుతూ

ప్రకృతి ప్రసాదించిన గొప్ప వరం మొక్కలని కొనియాడారు.ప్రాణవాయువు మొక్కలు కేవలం ఆక్సిజన్ ఇవ్వడమే కాకుండా, భూతాపాన్ని తగ్గించి పర్యావరణాన్ని రక్షిస్తాయని తెలిపారు.వర్షాలు అడవులు, చెట్లు సమృద్ధిగా ఉంటేనే సరైన సమయంలో వర్షాలు కురుస్తాయని, తద్వారా వ్యవసాయం బాగుంటుందని గుర్తుచేశారు. వనజీవి స్ఫూర్తి: పద్మశ్రీ అవార్డు గ్రహీత, కోటి మొక్కల ప్రదాత వనజీవి రామయ్య గారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలనే సంకల్పంతో ఈ కార్యక్రమం చేపట్టానని ఆయన వివరించారు.ప్రభుత్వానికి విన్నపం: మున్సిపల్ అధికారులు భవన నిర్మాణాలకు ప్లానింగ్ ఇచ్చే సమయంలో,కనీసం ఒకటి లేదా రెండు గజాల స్థలాన్ని మొక్కల కోసం కేటాయించాలనే నిబంధన పెట్టాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.జిల్లా అధ్యక్షులు సంతోష్ చక్రవర్తి మాట్లాడుతూ ప్రెస్ క్లబ్అధ్యక్షులు అంతోటి శ్రీనివాస్ తీసుకున్న ఈ నిర్ణయం అభినందనీయమన్నారు. ఎన్నో ఏళ్లుగా నడుస్తున్న పెద్ద పెద్ద యూనియన్ నాయకులు కూడా చేయని ఆలోచనను శ్రీనివాస్ చేసి చూపించారని, సామాజిక బాధ్యత గల విలేకరిగా ఆయన అందరికీ ఆదర్శంగా నిలిచారని ప్రశంసించారు. ప్రాముఖ్యతను వివరించిన ప్రధాన కార్యదర్శిజిల్లా ప్రధాన కార్యదర్శి నానబాల రామకృష్ణ మాట్లాడుతూ,వ్యవసాయ భూములను వ్యవసాయేతర భూములుగా మార్చే క్రమంలో ఇంజనీర్లు, ప్లానర్లు ప్లాట్లు చేసేటప్పుడు చెట్లను నరికివేయడం రోడ్డు విస్తరణ పనులు చేసినప్పుడు కూడా చెట్లను తొలగించడం బాధాకరమని, ఆ స్థానంలో తిరిగి మొక్కలు నాటేలా ప్లానింగ్



ఉండాలని సూచించారు.ప్రతి మనిషి తమ ఇంట్లో జరిగే పుట్టినరోజులు, పెళ్లిళ్లు వంటి శుభకార్యాల సందర్భంగా ఒక మొక్క నాటే సంప్రదాయాన్ని మొదలుపెట్టాలని కోరారు.ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేసిన జిల్లా నాయకులకు, తోటి విలేకరులకు, సహకరించిన అధికారులకు అంతోటి శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాత్రికేయులు పాల్గొని, తాము నాటిన మొక్కలను సంరక్షిస్తామని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం ప్రెస్ క్లబ్ లో వివాహ దినోత్సవ సందర్భంగా యూనియన్ నాయకులు విలేకరులు కమిటీ సభ్యుల మధ్య కేక్ కట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజే హెచ్ 2843 జిల్లా కోశాధికారి ఆరోపణ నగేష్ ఖమ్మం జిల్లా మీడియా ఫోటోగ్రాఫర్ అధ్యక్షులు అమరబోయిన ఉపేందర్ టీబీజేఏ జిల్లా కోశాధికారి శ్రీధర్ పట్టణ అధ్యక్షులు వెలుగోటి వెంకట్ నగర అధ్యక్షులు గంటల కుమార్ పట్టణ ఉపాధ్యక్షులు రాకేష్ ప్రెస్ క్లబ్ కార్యదర్శి మల్లెల శిల్ప పట్టణ సహాయ కార్యదర్శి చెన్నం శెట్టి రాంబాబు ప్రెస్ క్లబ్ ఈసీ మెంబర్ పోయెలబోయిన శ్రీను, కొండ శ్రీనివాస్ షేక్ మీరా సునీత తేళ్ల శ్రీనివాసరావు పాగ యోనా తదితరులు ఉత్సాహంగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# తలవంపు

నిన్నటి రాజు
బూతు పురాణంలో మునిగి
ఫామ్ హౌస్ లో తేలిండు

నేటి రాజు
బూతు పురాణంలో ఈదుతూ
రోత పురాణంలో దొర్లుతుండు

రోత బూతుల పురాణాలను
వల్లిస్తున్న పాలకుల్లారా
తెలంగాణ తల్లికి తల వంపులు తేకండి

--- కట్టెకోల చిన నరసయ్య

9951260316



# పోస్టల్ బ్యాలెట్ ను వినియోగించుకోవాలి

- జిల్లా ఎన్నికల అధికారి అనుదీప్ దురిశెట్టి
- నేడు 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పోస్టల్ బ్యాలెట్

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి ఫిబ్రవరి 7:**

మున్సిపాలిటీల పరిధిలో ఓటరుగా నమోదై ఉండి, ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న జిల్లా, ఇతర జిల్లాలకు చెందిన ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు వీలుగా పోస్టల్ బ్యాలెట్ సదుపాయం కల్పించినట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం ఉదయం 10.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు మునిసిపాలిటీల పరిధిలో కేటాయించిన ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్లలో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకునే అవకాశం కల్పించినట్లు తెలిపారు. ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో ఖమ్మం రూరల్ ఎంపీడీవో కార్యాలయం మీటింగ్ హాల్ లో, మధిర మున్సిపాలిటీలో మధిర ఎంపీడీవో కార్యాలయం మీటింగ్ హాల్ లో, కల్లూరు మున్సిపాలిటీలో కల్లూరు జిహెచ్ఎస్ లో, వైరా మున్సిపాలిటీలో వైరా తహసీల్దార్ కార్యాలయంలో, సత్తుపల్లి మున్సిపాలిటీలో సత్తుపల్లి మున్సిపల్ కార్యాలయంలో ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్ లు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు. ఆయా మున్సిపాలిటీల పరిధిలో ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులు తమకు కేటాయించిన కేంద్రాలలో తప్పనిసరిగా హాజరై పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని, సంబంధిత శాఖాధికారులు ఈ సమాచారాన్ని తమ శాఖ సిబ్బందికి అత్యవసరంగా తెలియజేయాలని జిల్లా ఎన్నికల అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# మున్సిపల్ ఎన్నికలకై పకడ్బందీ ఏర్పాట్లు

- వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

పగడ్బందీ ఏర్పాట్ల నడుమ మున్సిపల్ ఎన్నికలు విజయవంతం చేద్దామని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ 11వ తేదీన వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని జనగామ, ఘన్పూర్, వర్ధన్నపేట, పరకాల, నర్సంపేట మున్సిపాలిటీలకు జరిగే ఎన్నికల సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనర్ శనివారం కమిషనరేట్ కార్యాలయములో అధికారులతో సమావేశనాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ముందుగా ఎన్నికల సజావుగా నిర్వహించేందుకు చేపట్టిన చర్యలపై సంబందిత పోలీస్ అధికారుల వివరణనిచ్చారు. ఈ సమావేశం లో ఎన్నికల ముందు, ఎన్నికల రోజు, కౌంటింగ్ రోజున చేపట్టిన పోలీస్ బందోబస్తు వివరాలను కూడా పోలీస్ కమిషనర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు గాను అక్రమ మద్యం మద్యం కట్టడి చేయడంతో పాటు, ఓటర్లను ప్రలోభాలకు గురి చేసే విధంగా అందించే తాయిలాలపై పోలీస్ అధికారులు నిఘా పెట్టాలని, ఎవరైనా, ఎక్కడైనా ఓటర్లను భయభ్రాంతులకు గురి చేసే విధంగా వ్యవహరించే వారి పట్ల కఠినంగా వుండాలని. బ్యాలెట్ పత్రాల




పంపిణీ, ఎన్నికల రోజున, చివరగా కౌంటింగ్ రోజున పెద్ద సంఖ్యలో బందోబస్త్ ఏర్పాట్లు చేయాలని, సంబంధిత ఉన్నతాధికారులు ఎన్నికల నిర్వహణపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని. ఎన్నికల వేళ ప్రతి ఒక్కరు ఎన్నికల నిబంధనలు పాటించే విధంగా పోలీస్ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని, పోలీస్ సిబ్బంది తమ ఓటు హక్కును పోస్టల్ బ్యాలెట్ ద్వారా సద్వినియోగం చేసుకోవాలని సీపీ తెలిపారు. ఈ సమావేశం డీసీపీలు అంకిత్ కుమార్, రాజమహేంద్రనాయక్, కవిత, ఏ.ఎస్పీలు శుభం, చేతన్, ట్రైనీ ఐపిఎస్ మనీషా నెహ్రా తో పాటు ఏసీపీలు, ఇన్స్ స్పెక్టర్లు, ఎస్.ఐ లు పాల్గొన్నారు.

# సమ్మె కరపత్ర ఆవిష్కరణ

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

ఫిబ్రవరి 12 వ తేదీన జరిగే దేశవ్యాప్తంగా సమ్మె కు సంబంధించిన కరపత్రం మున్సిపల్ కార్పొరేషన్ ఆవరణలో తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయీస్ యూనియన్ (సీ ఐ టి యు)ఆధ్వర్యంలో ఆవిష్కరణ చేయడం జరినది కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన 4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలని ,26000/- కనీస వేతనం ఇవ్వాలని,ఔట్సోరింగ్ రద్దు చేసి,పర్మనెంట్ చేయాలి, దహన సంస్కారాల కు 30000/- ఇవ్వాలని కోరారుఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు సింగరపు బాబు, జన్ను ప్రకాష్ ,సింగరపు కృష్ణా, ఎస్ శ్యామ్, బొజ్జ రాజు, ఆర్ సాంబయ్య జలగం కుమార్, ఆర్ భిక్షపతి,కొమ్ము. దాసు, బొజ్జా సతీష్,ధనలక్ష్మి, రాధ, తదితరులు పాల్గొన్నారు.



# ఫోరెన్సిక్ కార్యాలయ దగ్ధంతో రుజువలన్నీ దగ్ధం

పలు కేసులపై తీవ్ర ప్రాభావం చూపే అవకాశం

ఫైర్ ఆఫీసర్ శ్రీదాస్ క్షేత్రస్థాయి పరిశీలన

**హైదరాబాద్,ఫిబ్రవరి 7 నీలగిరి వార్త**

హైదరాబాద్‌లోని ఫోరెన్సిక్ సైన్స్ లాబొరేటరీ కార్యాలయంలో చోటుచేసుకున్న అగ్నిప్రమాదం భారీ నష్టాన్ని మిగిల్చింది. నేర పరిశోధనలో అత్యంత కీలకమైన సాక్ష్యాధారాలను భద్రపరిచే చోట మంటలు చెలరేగడంతో, పలు కేసుల్లో సేకరించిన భౌతిక ఆధారాలు పూర్తిగా అగ్నికి ఆహుతయ్యాయి. ఈ ప్రమాదంపై డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ శ్రీదాస్ క్షేత్రస్థాయి పరిశీలన అనంతరం మీడియాతో మాట్లాడుతూ విస్తుపోయే వివరాలను వెల్లడించారు. మంటలు వ్యాపించిన తీరు, జరిగిన ఆస్తి నష్టం, కేసులపై పడే ప్రభావం గురించి ఆయన వివరించారు. ఈ అగ్నిప్రమాద తీవ్రత ఎంతలా ఉందంటే, సాక్ష్యాధారాలను భద్రపరిచిన గది మొత్తం పూర్తిగా కాలిపోయిందని శ్రీదాస్ తెలిపారు. విచారణలో ఉన్న పలు కేసులకు సంబంధించి సీజ్ చేసిన ప్రాపర్టీ మొత్తం ఈ ప్రమాదంలో ధ్వంసమైందని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా డిజిటల్ సాక్ష్యాల నిధిగా భావించే సుమారు 40 నుండి 50 కంప్యూటర్లు మంటల్లో కాలిబూడిదయ్యాయి. గదిలో అత్యంత భద్రంగా స్టోర్ చేసి ఉంచిన హార్డ్ డిస్క్లు కూడా మంటల ధాటికి పూర్తిగా కాలిపోయాయని, దీనివల్ల కీలకమైన డిజిటల్ డేటా శాశ్వతంగా తుడిచిపెట్టుకుపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. కేవలం ఎలక్ట్రానిక్ వస్తువులే కాకుండా, ఆ గదిలో ఉన్న వివిధ రకాల ఎ÷–లాస్టిక్ వస్తువులు కూడా మంటలకు తోడవడంతో నష్టం తీవ్రత ఊహించని స్థాయిలో జరిగింది.

Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# వర్ధన్నపేట మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో బిజెపి బలపరిచిన

- 5వ వార్డు అభ్యర్థి తరపున ప్రచారంలో పాల్గొన్న.
- గ్రేటర్ వరంగల్ 28వ డివిజన్ కార్పొరేటర్ గందె కల్పన నవీన్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

శనివారం వర్ధన్నపేట మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో బిజెపి బలపరిచిన 5వ వార్డు 2 వార్డు లో కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని 28వ డివిజన్ కార్పొరేటర్ గందె కల్పన నవీన్ ఇంటింటికి ప్రచారం చేస్తూ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి బిజెపిని బలపరచాలని ఓటర్లను అభ్యర్థించారు ప్రచారంలో కేంద్ర ప్రభుత్వ పథకాలకైనా ఉచిత రేషన్ బియ్యం రైతుల కోసం పీఎం కిసాన్ సమ్మాన్ నిధి ఆయుష్మాన్ భారత్ స్వచ్ భారత్ కళ్యాణ యోజన ముద్ర యోజన తదితర పథకాలపై ప్రజలపై వివరించారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ మాజీ శాసనసభ్యులు కొండేటి శ్రీధర్ మాజీ మేయర్ టి రాజేశ్వరరావు వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బన్న ప్రభాకర్ మల్లాడి తిరుపతిరెడ్డి కేశవరెడ్డి మంజులా రెడ్డి వరంగల్ జిల్లా రజక సెల్ కన్వీనర్ కొత్తపెల్లి రాజేష్ కిరణ్ రాము శివ వార్డు బిజెపి నాయకులు మహిళా నాయకులు పాల్గొన్నారు.



# పరకాల పట్టణ అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పనే నా లక్ష్యం

- అధికార కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి పట్టణాన్ని అభివృద్ధి చేసుకుందాం.
- పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

పరకాల పట్టణ ప్రజల ఆశీర్వాదంతో అభివృద్ధి, సంక్షేమాన్ని మరింత ముందుకు తీసుకెళ్ళేందుకు కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వండి. శనివారం పరకాల మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో భాగంగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ఇంటింట ప్రచారాన్ని నిర్వహించారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పరకాల మున్సిపాలిటీ అన్ని వార్డులను అభివృద్ధి చేసే బాధ్యత నాది కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించే బాధ్యత మీది అని అన్నారు. పట్టణాన్ని ఒక మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతున్నామని అన్నారు. ఒక ప్రత్యేకమైన డిపిఆర్ వ్యవస్థతో సిసి రోడ్, డ్రైనేజీ వ్యవస్థ, త్రాగునీరు మరిన్ని వసతులతో అభివృద్ధి చేస్తున్నామన్నారు. అన్ని వర్గాల అభివృద్ధి లక్ష్యంగా ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదగడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అన్నారు. ఓట్ల కోసం వచ్చే టిఆర్ఎస్, బిజెపి నాయకుల మాటలను నమ్మవద్దని, అభివృద్ధి చేసే కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించాలని కోరారు. పరకాల పట్టణానికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్, నూతన డిగ్రీ కాలేజ్, ప్రభుత్వ ఆస్పత్రి, పరకాల మహిళా డైరీ, దామెర చెరువు అభివృద్ధి, తదితర పనులను చేపట్టామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని, పట్టణ అభివృద్ధి మౌలిక వసతుల కల్పన ధ్యేయంగా తమ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.



# గత పదేళ్లుగా అభివృద్ధికి నోచుకోని పరకాల మున్సిపాలిటీ

- ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలో అభివృద్ధి జరుగుతుంది.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి పరకాల మున్సిపాలిటీ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరేద్దాం పరకాల పట్టణ అభివృద్ధికి సహకరిద్దాం శనివారం పరకాల మున్సిపాలిటీ ఎన్నికలలో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపునకు పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ఇంటింట ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలకుల వల్ల పరకాల పట్టణం అభివృద్ధి చెందలేదని, కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రత్యేకమైన డిపిఆర్ వ్యవస్థతో పట్టణాన్ని అభివృద్ధి చేస్తున్నామన్నారు. వార్డులలో ఉన్న సమస్యలను శాశ్వత పరిష్కారం చూపిస్తానని అన్నారు. టిఆర్ఎస్, బిజెపి నాయకుల మోసపూరిత మాటలను నమ్మవద్దని, కాంగ్రెస్ అభ్యర్థులకు ఓటు వేసి పరకాల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరవేద్దామని పిలుపునిచ్చారు. అలాగే ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు.



# విదేశీ ప్రతినిధులకు కాకతీయుల సాంస్కృతిక వారసత్వ పరిచయం

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

మినిస్ట్రీ ఆఫ్ ఎక్స్టర్నల్ అఫైర్స్, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్‌లోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల శిక్షణ కేంద్రంలో నిర్వహిస్తున్న "కెపాసిటీ డెవలప్‌మెంట్ కోర్స్ ఆన్ ఫారెన్ ట్రేడ్ అండ్ ఇన్వెస్ట్మెంట్" శిక్షణ కార్యక్రమంలో భాగంగా, 15 దేశాల నుంచి వచ్చిన విదేశీ ప్రతినిధులు కాకతీయుల సాంస్కృతిక వారసత్వాన్ని సందర్శించారు. ఫారం డైరెక్ట్ ఇన్వెస్ట్మెంట్ (ఫీణ×) అంశంపై రెండు వారాల పాటు జరుగుతున్న ఈ శిక్షణలో పాల్గొంటున్న ప్రతినిధులకు భారతదేశ సాంస్కృతి, సంప్రదాయాలు, కల్చర్ హెరిటేజ్‌ను పరిచయం చేసే ఉద్దేశ్యంతో శిక్షణలో భాగంగా కాకతీయుల కాలానికి చెందిన ప్రముఖ కట్టడాలను సందర్శింపజేశారు. ఈ సందర్భంగా ప్రతినిధులు ప్రపంచ వారసత్వ కట్టడమైన రామప్ప దేవాలయం, కాకతీయుల రాజధానిగా ప్రసిద్ధి చెందిన వరంగల్ కోట నార్త్ గేట్, కుసుమ మహల్, శృంగార బావి, అలాగే చారిత్రక వేయి స్తంభాల దేవాలయంలను సందర్శించారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ టూరిజం ప్రమోషన్ ఆఫీసర్ డాక్టర్ కుసుమ సూర్యకిరణ్ విదేశీ ప్రతినిధులకు కాకతీయుల చరిత్ర, వారి ఆధునిక శిల్పకళా సాంకేతికత, పరిపాలనా వ్యవస్థ, సంస్కృతి, సంప్రదాయాల గురించి సమగ్రంగా వివరించారు. కాకతీయుల కట్టడాలలోని శిల్పసౌందర్యం, నీటి నిర్వహణ విధానాలు, నిర్మాణ నైపుణ్యాలను



వివరించి ప్రతినిధులను ఆకట్టుకున్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో భాగంగా భారత దేశ ఆర్థిక అభివృద్ధి, విదేశీ వాణిజ్యం, పెట్టుబడుల అవకాశాలతో పాటు భారతదేశ సాంస్కృతిక వైవిధ్యాన్ని కూడా అవగాహన చేయడం జరుగుతోంది. ఈ అధ్యయన పర్యటనలో లెబనాన్, టర్కీ, ఉజ్బెకిస్తాన్, జింబాబ్వే, ఈజిప్ట్, మొరాకో, ఎథియోపియా, టాంజానియా, లైబీరియా, మాలి, బోట్స్‌వానా, మారిషస్, గ్వాటెమాల తదితర దేశాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# నాంపల్లి బొజ్జపల్లి లో అడుగడుగునా చల్మెడకు స్వాగతం పలికిన ప్రజానీకం

- 5వ వార్డులో వాసాల లావణ్యకే మా ఓటు అని ప్రతి ఒక్కరూ
- కెసిఆర్ బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని స్వాగతిస్తున్నారు.

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

మీ అమూల్యమైన ఓటును కారు గుర్తుపై వేసి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను అధిక మెజార్టీతో గెలిపించాలి... చల్మెడరాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మున్సిపల్ పరిధిలోని 5వ వార్డులో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వాసాల లావణ్య శ్రీనివాస్ కు మద్దతుగా శనివారం వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు ప్రచారం నిర్వహించారు ఇచ్చట గూడూరి ప్రవీణ్ అర్బన్ మండలం బిఆర్ఎస్ సర్పంచ్ లు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# వేములవాడ కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్న చేరికలు

- కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ నాయకులు
- కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మున్సిపల్ ఎన్నికల ముందు వేములవాడ బీఆర్ఎస్ గట్టి ఎదురు దెబ్బ తగిలింది వేములవాడ పట్టణంలోని నాంపల్లి 6వార్డు పరిధిలో లోని 100 మంది యువకులు రాష్ట్ర ప్రభుత్వం విప్ ఆది శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వారికి కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు..రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయం కోసం కృషి చేయాలని విప్ సూచించారు..గత పది సంవత్సరాలలో గత ప్రభుత్వం వేములవాడ అభివృద్ధిని విస్మరించిందని అన్నారు..వేములవాడ పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనులను చూసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు అండగా ఉండాలని పిలుపునిచ్చారు.





# శ్రీ భీమేశ్వర స్వామికి పట్టువస్త్రాల సమర్పణ బద్ది పోచమ్మ అమ్మవారికి సారె

- శ్రీ రాజరాజేశ్వరి సేవా సమితి ఆధ్వర్యంలో బద్ది పోచమ్మ అమ్మవారికి సారె సమర్పణ

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

శ్రీ రాజరాజేశ్వరి సేవా సమితి ఆధ్వర్యంలో భక్తి కార్యక్రమం ఆరు సంవత్సరాలుగా కొనసాగుతున్న వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి దేవస్థానంలో శ్రీ రాజరాజేశ్వరి సేవా సమితి ఆధ్వర్యంలో శ్రీ భీమేశ్వర స్వామి వారికి పట్టువస్త్రాల సమర్పణ బద్ది పోచమ్మ అమ్మవారికి సారె సమర్పణ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు ఈ కార్యక్రమం గత ఆరు సంవత్సరాలుగా నిరంతరంగా కొనసాగుతూ వస్తుండటం విశేషం. ఆలయ సంప్రదాయాలను, ఆచారాలను కాపాడుతూ సేవా సమితి సభ్యులు ఈ పుణ్య కార్యాన్ని నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో దేవస్థానం కార్యనిర్వాహక అధికారి ఎల్. రమాదేవి పాల్గొని స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారి వెంట ఏఈఓలు శ్రావణ్ కుమార్, అశోక్ కుమార్, సీనియర్ అసిస్టెంట్లు ఎడ్ల శివ సాయి, పురాణ వంశీ మోహన్ శర్మ, అకౌంట్స్ విభాగానికి చెందిన హార్డ్వేర్ ఆగమ రావు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి అమ్మవార్ల ఆశీస్సులు పొందారు ఆలయ పరిసరాలు భక్తి, ఆధ్యాత్మిక వాతావరణంతో మార్మోగాయి ఇచ్చట ఆలయ అధికారులు సూపరిడెంట్ అధికారులు సిబ్బంది











సిఆర్ఎస్పి పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

# ఆకెనపల్లి అంగన్‌వాడీలో ఘనంగా అన్నప్రాసన వేడుకలు..!!

- చిన్నారి లిప్సికకు తొలి అన్నం తినిపించిన సర్పంచ్ గాదె స్రవంతి సుధాకర్.

**నిలగిరి వార్త : పెద్దపల్లి జిల్లా ప్రతినిధి:**

**ఫిబ్రవరి 07 :**

అంతర్గాం మండలం అకెనపల్లి గ్రామ పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం 'ఆరోగ్య లక్ష్మి' కార్యక్రమంలో భాగంగా చిన్నారుల కోసం అన్నప్రాసన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ గాదె స్రవంతి సుధాకర్ ముఖ్య అతిథిగా హాజరై, చిన్నారి దాసరి లిప్సికకు తొలి ఘన ఆహారాన్ని తినిపించి వేడుకను ప్రారంభించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రంలో పిల్లలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. 0 నుండి 5 సంవత్సరాల లోపు వయస్సు గల పిల్లల బరువు, ఎత్తు, భుజం కొలతలను నమోదు చేసి వారి ఎదుగుదలపై పర్యవేక్షణ చేపట్టారు అలాగే 7 నెలల నుండి 3 సంవత్సరాల లోపు వయస్సు గల చిన్నారులకు ప్రభుత్వం అందిస్తున్న బాలామృతం, కోడిగుడ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ గాదె స్రవంతి సుధాకర్ మాట్లాడుతూ, గర్భిణులు, బాలింతలు, చిన్నారులు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని పూర్తిగా వినియోగించుకోవాలని సూచించారు. పిల్లల ఆరోగ్యంపై తల్లులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, క్రమం తప్పకుండా ఆరోగ్య తనిఖీలు చేయించుకోవాలని తెలిపారు.



ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్‌మాస్టర్ నర్సింగం, ఏఎన్ఎం సరిత, ఆశా కార్యకర్త రాజేశ్వరి, అంగన్‌వాడీ టీచర్ టి. విజయలక్ష్మి, వీఓఏ లావణ్య, కమిటీ సభ్యులు, తల్లులు, కిశోర బాలబాలికలు తదితరులు పాల్గొన్నారు.

# 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ సిబ్బందికి శిక్షణ కార్యక్రమం






**- కౌంటింగ్ ప్రక్రియను సజావుగా, ప్రశాంతంగా నిర్వహించాలి :**

**- సాధారణ పరిశీలకులు ప్రశాంత్ కుమార్**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల సందర్భంగా కౌంటింగ్ సూపర్వైజర్లు, కౌంటింగ్ అసిస్టెంట్లకు కలెక్టరేట్ సమావేశ మందిరంలో శనివారం శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో సాధారణ పరిశీలకులు ప్రశాంత్ కుమార్, అదనపు కలెక్టర్లు విక్టర్, మధుమోహన్ లు పాల్గొని కౌంటింగ్ సిబ్బందికి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా సాధారణ పరిశీలకులు ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ, కౌంటింగ్ ప్రక్రియను అత్యంత పారదర్శకంగా, ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని సూచించారు. కౌంటింగ్ సమయంలో ప్రతి దశలో అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి పొరపాట్లకు అవకాశం లేకుండా సమన్వయంతో పని చేయాలని కౌంటింగ్ సిబ్బందికి సూచించారు.. అలాగే ఎన్నికల కమిషన్ జారీ చేసిన మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటిస్తూ, తమ విధులను నిబద్ధతతో, బాధ్యతాయుతంగా నిర్వహించాలని తెలిపారు. అంతకుముందు మాస్టర్ ట్రైనర్లు తడ్వాయి శ్రీనివాస్, నర్సింగరావు పాల్గొని, ఓట్ల లెక్కింపు ప్రక్రియకు సంబంధించిన నిబంధనలు, విధి విధానాలు, చెక్ లిస్టులు, వివిధ ఫారాలు, లెక్కింపు సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, లోపాలు తలెత్తకుండా పాటించాల్సిన అంశాలను సవివరంగా వివరించి అవగాహన కల్పించారు. అదనపు కలెక్టర్లు మాట్లాడుతూ, ఓట్ల లెక్కింపు ప్రక్రియలో పూర్తి నిష్పక్షపాతత్వం, పారదర్శకతతో పాటు ఎన్నికల నియమావళిని కట్టుదిట్టంగా పాటించడం అత్యంత అవసరమని సూచించారు. అలాగే రాష్ట్ర ఎన్నికల కమిషన్ జారీ చేసిన మార్గదర్శకాలను ఖచ్చితంగా అమలు చేస్తూ, ఎలాంటి చిన్న తప్పిదానికి కూడా అవకాశం లేకుండా విధులు నిర్వర్తించాలని అధికారులను ఆదేశించారు. కౌంటింగ్ సూపర్వైజర్లు మరియు అసిస్టెంట్ సూపర్వైజర్లు ఎన్నికల ప్రక్రియపై పూర్తి అవగాహన కలిగి, తమ బాధ్యతలను అత్యంత జాగ్రత్తగా, సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమం ద్వారా ఓట్ల లెక్కింపు ప్రక్రియను ప్రశాంత వాతావరణంలో, చట్టబద్ధంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు అవసరమైన అవగాహన కౌంటింగ్ సిబ్బందికి కల్పించబడిందని, ఏవైనా సందేహాలు ఉంటే నివృత్తి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత కౌంటింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఓటరుకు ఓటర్ స్లీప్ అందజేయాలని ఓటు హక్కును వినియోగించికోనేటట్లు చూడాలి

**- పార్టీ శ్రేణులు కృషి చేయాలని నేతలు కొండ దేవయ్య పొలాస నరేందర్ విజ్ఞప్తి**

**-బీఅర్ఎస్ అభ్యర్థులు కొండ దేవయ్య,కొండ నర్సయ్యల వార్డులలో ఇంటింట ఓటర్లను కలిసిన నేతలు కొండ దేవయ్య, పొలాస నరేందర్**

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన 16 వ వార్డు అభ్యర్థి కొండ కనుకయ్య,18 వ వార్డుకు చెందిన బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కొండ నర్సయ్య వార్డులలో పార్టీ నేతలు కొండ దేవయ్య, పొలాస నరేందర్ లు ఇంటింటికీ ప్రచారం చేస్తూ,గత ప్రభుత్వ పాలనలో మున్సిపల్ గత 5ఏండ్ల పాలనలో 16,18 వార్డులతో పాటుగా వేములవాడ పట్టణం అన్ని రంగాల్లో ఎంతో అభివృద్ధి జరిగిందని,ఇదే అభివృద్ధి యధావిధిగా జరుగుటకు మన 16,18 వార్డుల అభ్యర్థులు కొండ కనకయ్య, కొండ నర్సయ్య లను గెలిపించి మరో మారు మున్సిపల్ కు పంపించాలని ఇంటింటా ప్రచారం చేస్తూ ఓటర్లను కొండ దేవయ్య, పొలాస నరేందర్ లు విజ్ఞప్తి చేశారు. 16,18 వార్డులలో జరిగిన ప్రచారం అనంతరం పార్టీ శ్రేణుల సమావేశాన్ని ఏర్పాటు చేసి ఎన్నికలకు సంబంధించిన రెండు వార్డులకు సంబంధించిన ఓటర్ లిస్టులను నేతలు కొండ దేవయ్య, పొలాస నరేందర్ లు పరిశీలించి,పార్టీ శ్రేనులకు పలు సూచనలు చేశారు. ఇంటింటికీ వెళ్లి ప్రతి ఓటరుకు ఓటర్ స్లీప్ అందే విధముగా,ప్రతి ఓటరు తన అమూల్యమైన ఓటును వినియోగించుకునేలా కృషిచేయాలని,కారు గుర్తుకు ఓటు వేయుటకు కేసీఆర్ పాలనలో జరిగిన అభివృద్ధి,మౌలిక సదుపాయాలు,సంక్షేమ పథకాలను ప్రతి ఒక్క ఓటరుకు వివరించాలని పార్టీ శ్రేణులను నేతలు కొండ దేవయ్య, పొలాస నరేందర్ లు కోరారు. మరణించిన వారి ఓటర్లను, డబల్ పేర్లు ఉన్న ఓటర్లను, వలస వెళ్లిన తప్పులుగా పేర్లు ఉన్న ఓటర్లను జాగ్రత్తగా పరిశీలించాలని పార్టీ శ్రేణులకు పోలింగ్ బూతుల్లో ఉండే బీ ఆర్ ఎస్ పార్టీ బూత్ ఏజెంట్లకు పలు సూచనలు చేశారు.

# ఆడబిడ్డ పుడితే బ్యాంకులో 10 వేలు డిపాజిట్

**-ఎఅద్భుతమైన హామీలతో బీజేపీ అభ్యర్థి మహంకాళి ప్రచారం**

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మున్సిపల్ ఎన్నికల్లో పట్టణంలోని 21వ వార్డులో రాజకీయ సమీకరణలు వేగంగా మారుతున్నాయి. ఈ వార్డులో భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా బరిలో ఉన్న మహంకాళి శ్రీనివాస్ గౌడ్ కు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోంది. అద్భుతమైన హామీలతో ఆయన ప్రజలను ఆకర్షిస్తున్నారు. తనదైన శైలిలో ఎన్నికల ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. ముఖ్యంగా 21వ వార్డులో ప్రజలు ఓటు వేసి తనను కౌన్సిలర్ గా ఎన్నుకున్న తర్వాత వార్డులో ఆడబిడ్డలు పుడితే వారి పేరు మీద పోస్ట్ ఆఫీసులో 10 వేలు డిపాజిట్ చేసి వారి తల్లిదండ్రులకు బాండ్ అందజేస్తానని కరపత్రం ముద్రించి ప్రచారం చేస్తున్నారు. దీనితో పాటు వార్డులో మౌలిక వసతులు, సీసీ రోడ్లు,పా రిశుద్యం,హైమాక్స్ లైట్లు, నిరంతరం సీసీ కెమెరాలు,అన్ని రకాల పింఛన్లు,ప్రభుత్వ పథకాలు అందజేస్తానని తెలియజేస్తున్నారు. ప్రతినిత్యం ఇంటింటి ప్రచారంలో భాగంగా ఆయనకు ప్రజలు నీరాజనాలు పలుకుతూ,నుదుటన తిలకం దిద్ది మంగళ హారతులతో ఆశీర్వదిస్తున్నారు. మహంకాళి అమ్మవారి భక్తుడిగా పేరుగాంచిన శ్రీనివాస్ గౌడ్ గత ఎన్నో సంవత్సరాలుగా సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ ప్రజల హృదయాల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారు. కల్మషం లేని మనసుతో అపద ఎక్కడ ఉంటే అక్కడ శ్రీనివాస్ గౌడ్ ఉంటాడనే పేరు ఆయనకు ఉంది. గతంలో రెండు సార్లు ఎన్నికల్లో ఓడిపోయినప్పటికీ,ప్రజలకు దూరం కాకుండా వారి మధ్యే ఉంటూ,ప్రజా సమస్యలపై పోరాడుతూ వచ్చిన నాయకుడిగా ఆయన నిలిచారు. ఓటమిని నిరాశగా కాకుండా అనుభవంగా మలుచుకుని,మరింత బలంగా ప్రజల కోసం ముందుకు సాగుతున్నారు. ప్రత్యేకించి యువతలో మహంకాళి శ్రీనివాస్ గౌడ్‌కు మంచి క్రేజ్ ఉంది. యువతకు ఉపాధి,అభివృద్ధి,స్వచ్ఛమైన రాజకీయాలపై ఆయన చూపిస్తున్న దృక్పథం ప్రత్యేకంగా ఆకట్టుకుంటోంది. కేంద్ర మంత్రి బండి సంజయ్ అడుగుజాడల్లో నడుస్తూ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ సేవే లక్ష్యంగా ముందుకు సాగుతున్న నాయకుడిగా ఆయన ప్రచారం కొనసాగుతోంది. దీనికి తోడు పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ చెన్నమనేని వికాస్ రావు,జిల్లా అధ్యక్షుడు రెడ్డవేని గోపి,మాజీ జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ లు ప్రచారంలో ఆయనకు అన్ని విధాలుగా సహకారం అందిస్తున్నారు. ప్రజల ఆశీర్వాదంతో ఈసారి మహంకాళి శ్రీనివాస్ గౌడ్ విజయం సాధిస్తారనే నమ్మకం బీజేపీ శ్రేణుల్లో కనిపిస్తోంది. 21వ వార్డులో మారుతున్న ఈ రాజకీయ సమీకరణలు రాబోయే ఎన్నికల్లో ఆసక్తికర ఫలితాలకు దారి తీయనున్నాయని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు ప్రజలందరికి అప్పుడిగా పేరు గాంచిన మహంకాళి శ్రీనివాస్ గౌడ్ ఎన్నికల ప్రచారంలో తనదైన శైలిలో ముందుకు దూసుకుపోతున్నారు. ముఖ్యంగా వార్డులోనీ మహిళలు తనను స్వంత బిడ్డలాగా ఆదరిస్తున్నారు. ఈ నెల 11న నిర్వహించే మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలందరూ కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి 21 వార్డు బీజేపీ కౌన్సిలర్ గా భారీ మెజారిటీ తో గెలిపించాలని మహంకాళి శ్రీనివాస్ గౌడ్ ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నారు.

# ఓట్ల లెక్కింపు ప్రక్రియ సజావుగా జరిగేలా సమన్వయం చేసుకోవాలి

**- అన్ని కౌంటింగ్ కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి**

**- ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్**

**- ఆర్ఓలు, ఏఆర్ఓలు, కౌంటింగ్ సూపర్ వైజర్లు, అసిస్టెంట్లు, తహసీల్దార్లు, ఎంపీడీఓలకు ఐడీఓసీలో పీపీటీ ద్వారా శిక్షణ**

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**



మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఈ నెల 13వ తేదీన మున్సిపల్ ఓట్ల లెక్కింపు ప్రక్రియ సజావుగా జరిగేలా అధికారులు సమన్వయం చేసుకోవాలని ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ సూచించారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో కౌంటింగ్ విధులపై ఆర్ఓలు, ఏఆర్ఓలు, కౌంటింగ్ సూపర్వైజర్లు, అసిస్టెంట్లు, తహసీల్దార్లు, ఎంపీడీఓలకు జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శనివారం శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించగా, ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ హాజరై మాట్లాడారు. కౌంటింగ్ సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఓట్ల లెక్కింపు తదితర అంశాలపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. సిరిసిల్ల, వేములవాడలోని సీ నారాయణ రెడ్డి కళామందిరంలో కౌంటింగ్ కోసం అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని వెల్లడించారు. కౌంటింగ్ రోజున ముందుగా పోస్టల్ బ్యాలెట్ లెక్కించాలని సూచించారు. అనంతరం వార్డుల వారీగా ఓట్లు లెక్కించాలని, రౌండ్ల వారీగా పూర్తి అయిన తర్వాత ఏజెంట్ల సంతకాలు తీసుకోవాలని ఆదేశించారు. ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం అనుమతి ఉన్న అధికారులకు మినహా ఎవరికీ మొబైల్ ఫోన్లు కౌంటింగ్ కేంద్రాల్లోకి తీసుకువెళ్ళ కూడదని స్పష్టం చేశారు. పోలీస్ అధికారులు కట్టుదిట్టమైన భద్రత చర్యలు తీసుకోవాలని సూచించారు. ఓట్ల లెక్కింపు కేంద్రాల్లో రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గదర్శకా లను తూచా తప్పకుండా పాటిస్తూ లెక్కింపు జరిగేలా చూడాలని సూచించారు. సంబంధిత రిపోర్ట్ లు ఎప్పటి కప్పుడు పంపాలన్నారు. ఎన్నికల కౌంటింగ్ అధికారులు, సిబ్బంది తమకు నిర్దేశించిన విధుల పై పూర్తి అవగాహన పెంపొందించు కోవాలని పేర్కొన్నారు. అనంతరం పోస్టల్ బ్యాలెట్ లెక్కింపుపై ప్రదర్శన ద్వారా అవగాహన కల్పించారు. అన్ని కౌంటింగ్ కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, సిరిసిల్ల ఆర్డీఓ వెంకటేశ్వర్లు, ట్రైనింగ్ నోడల్ అధికారి శ్రీనివాసాచారి, సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, సంపత్ కుమార్, ట్రైనర్ మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బోధన్ మున్సిపల్ ఎన్నికలలో ఎనిమిదో వార్డులో ముమ్మర ప్రచారం

**కోటగిరి ,బోధన్ , ఫిబ్రవరి 7 నీలగిరి వార్త ప్రతినిధి.**

బోధన్ మున్సిపల్ ఎన్నికలలో 8వ వార్డులు మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి,భూపాల్ రెడ్డి, శనివారం వార్డులో ఇంటింటికి ప్రచారాన్ని నిర్వహించడం జరిగింది .వార్డ్ లో సుడిగాలి పర్యటన చేసి ఇంటింటా ప్రచారం నిర్వహించడం జరిగింది. టిఆర్ఎస్ పార్టీ నుంచి పార్టీ చేస్తున్న కౌన్సిలర్ నగరాజ్ ను భారీ మెజార్టీతోఈరోజు ఉదయం మాజీ శాసనసభ్యులు శ్రీ మహారెడ్డి భూపాల్రెడీ గారు 8ష్ట్ర వార్డ్ లో సుడిగాలి పర్యటన చేసి ఇంటింటా ప్రచారం నిర్వహించడం జరిగింది. 8వ వార్డ్ కౌన్సిలర్ నగరాజ్ ను గెలిపించాలని కోరడం జరిగింది. 8ష్ట్ర వార్డు ఇంచార్జ్ గా దీ=ూ మాజీ మండల అధ్యక్షులు శ్రీ విశ్వనాథ్ పాల్గొనడం జరిగింది. గెలిపించాలని ఆయన ప్రజలను వార్డులో ఉన్న ఆడపడుచులను పెద్దలను యువకులను కోరడం జరిగింది. 8 వార్డు ఇంచార్జ్ టిఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షులు శ్రీ విశ్వనాథ్, తదితరులు ప్రచారంలో పాల్గొనడం జరిగింది.




# శ్రీధర్ గెలుపే లక్ష్యం 24వ వార్డులో వికాస్‌రావు ప్రచారం

**- మహిళల సంక్షేమం మోదీతోనే సాధ్యం**

**- పట్టుదల కలిగిన వ్యక్తిని గెలిపించండి ..డాక్టర్ వికాస్**

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మున్సిపల్ ఎన్నికల పోరులో 24వ వార్డు రాజకీయం ఆసక్తికరంగా మారింది. బిజెపి అభ్యర్థిగా బరిలో ఉన్న రాపల్లి శ్రీధర్ విజయమే లక్ష్యంగా శనివారం బిజెపి వేములవాడ నియోజకవర్గం ఇన్చార్జ్ డాక్టర్ చిన్నమనేని వికాస్ వార్డులోని ప్రతి గల్లీలో పర్యటిస్తూ ఓటర్లను ఆత్మీయంగా పలకరించారు. ప్రచారంలో భాగంగా వికాస్‌రావు మాట్లాడుతూ ప్రధాని మోదీ మహిళల గౌరవం కోసం 'ఆపరేషన్ సింధూర్' వంటి కార్యక్రమాలతో అండగా నిలిచారని గుర్తు చేశారు. అదే విధంగా 24వ వార్డు మహిళలందరూ 'ఆపరేషన్ శ్రీధర్' చేపట్టి, రాపల్లి శ్రీధర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. శ్రీధర్ మొండి పట్టుదల గలవాడని, ఏదైనా పని కావాలంటే పట్టుబట్టి సాధించే కార్యశీలి అని కొనియాడారు శ్రీధర్‌కు ఒక్క అవకాశం కల్పిస్తే వార్డు ప్రజలకు మెరుగైన మినరల్ వాటర్ సేవలు అందిస్తారని, మీలో ఒక్కడిగా ఉండి సమస్యలు పరిష్కరిస్తారని హామీ ఇచ్చారు. వార్డును ఆదర్శవంతంగా తీర్చిదిద్దే సత్తా ఆయనకు ఉందని, గతంలోఆయన చేసిన సేవలు అభివృద్ధిని చూసి ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి కార్యకర్తలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.






# సిరికొండ గ్రామంలోని అంగన్వాడి కేంద్రాలలో ఆరోగ్య లక్ష్మి కమిటీ మీటింగ్

**- ఐసిడిఎస్ సూపర్వైజర్ హైమది బేగం ఆధ్వర్యంలో**

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

జగిత్యాల జిల్లా వేములవాడ నియోజకవర్గం కథలపూర్ మండలంలోని సిరికొండ గ్రామంలోని అంగన్వాడి కేంద్రాలలో ఐసిడిఎస్ సూపర్వైజర్ హైమది బేగం ఆధ్వర్యంలో ఆరోగ్య లక్ష్మి కమిటీ మీటింగ్ నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమంలో గర్భిణీలు బాలింతలు అంగన్వాడి కేంద్రానికి వచ్చి ఒక పూట సంపూర్ణ భోజనం చేయాలని సూచించడం జరిగింది శుక్రవారం రోజున అన్నప్రాసన మరియు అక్షరాభ్యాసాలు నిర్వహించినారు ఈ కార్యక్రమంలో ఆరోగ్యలక్ష్మి కమిటీ సభ్యులు సర్పంచ్ మూదాం రవి ఉప సర్పంచ్ చిత్కూరి మల్లయ్య రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగి జాజాల కిషన్ వార్డు సభ్యులు మమత, వసంత లహరి ఆరోగ్య సిబ్బంది ఏఎన్ఎం మీనా, ఆశ వర్కర్స్ తల్లులు అంగన్వాడి టీచర్లు ప్రతిభ, సునంద, సోమలత, సువర్ణ, ఆయా లక్ష్మి పాలొగొన్నారు







## పెట్రోల్ బంకును ప్రారంభించిన ఎమ్మెల్యే ముప్పిడి

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

తాళ్లపూడి సొసైటీ ల ద్వారా వినియోగదారులకు, రైతులకు నాణ్యమైన ఉత్పత్తులు విక్రయాలకి అవకాశం ఉంటుందని వాటిని వినియోగించు కోవాలని కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. తాళ్లపూడి మండలం లోని అన్నదేవరపేట సొసైటీ ఆధ్వర్యంలో. అన్నదేవరపేట గ్రామంలో పెట్రోల్ బంక్ ను కూటమి నాయకులతో కలిసి ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు శనివారం పునః ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత వైకాపా ప్రభుత్వం లో పెట్రోల్ బంక్ నడపలేక మూత వేశారని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజల కు అందుబాటులో ఉండే విధంగా అన్నదేవరపేట సొసైటీ నూతన అధ్యక్షులు జి.వి ఆధ్వర్యంలో లో తిరిగి ప్రారంభించామని తెలిపారు. మొదటి కొనుగోలు పైడిమెట్ట ఎత్తి పోతల పథకం అధ్యక్షులు ముళ్ళపూడి రామచంద్రం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మద్దిపట్ల శివరామ కృష్ణ , అల్లూరి విక్రమాదిత్య సూరపని చిన్ని , కాకర్ల సత్యేంద్ర , కోటారు వెంకట్రావు , కూచిపూడి గణపతి శేష , తాడిపూడి సొసైటీ అధ్యక్షులు నామ కొండబాబు చెన్న సత్య నారాయణ రాగోలపల్లి సొసైటీ అధ్యక్షులుఅనపర్తి ప్రసాద్ , ప్రకాష్ కోట్నీస్ కందుల నాగు , కైగాల శ్రీనివాసరావు ప్రకాశం , బిజెపి తాళ్లపూడిమండల అధ్యక్షులు ఇందుగుల రామకృష్ణ , వీరా హరిబాబు అన్నంరెడ్డి సత్తిబాబు , రమణ , సోమ శేఖర్ కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## రామకృష్ణ మిషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

రాజమండ్రి రామకృష్ణ మిషన్ గిరిజన సంచార వైద్య శాల రాజమండ్రి వారి అధ్వర్యం లో ది.08.02.2026 ఆదివారం నాడు రంపచోడవరం నియోజవర్గం ,స్థానిక సిరిగిందల పాడు, లో, రామకృష్ణ మిషన్ గిరిజన సంచార వైద్యశాల, భవనం యందు, ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు రామకృష్ణ మిషన్ రాజమండ్రి కార్యదర్శి, స్వామి పరిజ్ఞేయనంద జీ తెలియచేసినారు. ఈ ప్రత్యేక వైద్యశిబిరం లో గుండె వ్యాధులు సాధారణ వ్యాధులు, పరమహంస యోగానంద నేత్రలయ వేమగిరి వారిచే కంటి పరీక్షలు నిర్వహించి కళ్ళజోళ్ళు ఇవ్వబడును. అవసరం అయిన వారికి శుక్లాం ఆపరేషన్ నిమిత్తం వేమగిరి తీసుకుని వెళ్లెద్దురు. కంటి ఆపరేషన్ నిమిత్తం వెళ్ళే వారు ఆధార్ కార్డు తెల్ల రేషన్ కార్డు తీసుకుని రావలెను. ఈ అవకాశాన్ని సద్వినియోగ పరచుకోవాల్సిందిగా స్వామీజి తెలియపరిచారు.

## అక్రమ అరెస్టులతో, నిర్బంధాలతో ఉద్యమాలను ఆపలేరు... ఏఐవైఎఫ్

మంత్రాలయం,ఫిబ్రవరి 7 నీలగిరి వార్త

అక్రమ అరెస్టులతో నిర్బంధాలతో ప్రజా ఉద్యమాలను ఆపలేరని ఏఐవైఎఫ్ మంత్రాలయం మండల కార్యదర్శి రాజు అన్నారు. శనివారం నాడు స్థానిక ప్రైవేట్ వసతి గృహం లో జరిగిన విలేకరుల సమావేశంలో రాజు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కర్నూలు జిల్లా పర్యటనలో భాగంగా కర్నూలు జిల్లా అభివృద్ధి కోసం నిధుల కేటాయించాలని ముఖ్యంగా ఆదోని మెడికల్ కాలేజీ పిపిపి విధానాన్ని విరమించుకోవాలని, ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలైన ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్, లేదా నిరుద్యోగ భృతి హామీని అమలు చేయాలని డిమాండ్ చేస్తున్న కర్నూలు జిల్లా ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ నాయకులను ముందస్తుగా అరెస్టు చేయడం 41 నోటీసులు ఇవ్వడం కాకుండా కలగొట్ల గ్రామానికి చెందిన ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి రాజీవ్ ను ఎమ్మిగనూరు మండల రూలర్ ఎస్సై శ్రీనివాసులు విచక్షణారహితంగా కాలర్ పట్టుకుని ఈడ్చుకెళ్లడం, అరెస్టు చేయడంతో పాటు ఎమ్మిగనూరు, మంత్రాలయం నియోజకవర్గంలోని విద్యార్థి యువజన సంఘ నాయకులను పోలీసులు విచక్షణారహితంగా ఈడ్చుకెళ్ళడం సిగ్గుచేటని అన్నారు. పోలీసులుల ప్రతాపం సంఘవిద్రోహ శక్తులు, మత్తు పదార్థాలు రవాణా చేసే వారిపై వారి ప్రతాపం చూపాలే తప్ప ప్రజా సమస్యల కోసం పరిష్కారం కోసం పోరాడే విద్యార్థి యువజన సంఘం నాయకుల పైన కాదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.




## గ్రీవెన్స్ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ముప్పిడి

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

కొవ్వూరు కొవ్వూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో శనివారం ప్రజా దర్బార్ (గ్రీవెన్స్) మరియు తెలుగుదేశం పార్టీ కేడర్ సమావేశం నిర్వహించడం జరిగింది. నియోజకవర్గ లో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలు, 12 వినతిపత్రాలను ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావుకి అందజేశారు. ప్రజల నుంచి వచ్చిన సమస్యను వాటిని తక్షణమే పరిష్కరించేందుకు ఎమ్మెల్యే సంబంధిత శాఖల అధికారులకు ఫోన్ లో మాట్లాడి సమస్యలు తక్షణమే పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు అర్బన్ బ్యాంక్ చైర్మన్ మద్దిపట్ల శివరామ కృష్ణ , మాజీ మున్సిపల్ చైర్మన్ సురపని చిన్ని , కొవ్వూరు మండల టిడిపి అధ్యక్షులు బేతిన నాయరాయణ కొవ్వూరు మండల టిడిపి వైస్ ప్రెసిడెంట్ ఏరు బండి వీర వెంకట్రావు ఏఎంసీ డైరెక్టర్లు జొన్న బాలకృష్ణ కొప్పాక విజయ్ కుమార్ దాయన రామకృష్ణ వేమగిరి వెంకట్రావు , సతీష్ గారపాటి వెంకట కృష్ణ , కాకర్ల శ్రీను , పెరుగు సాంబశివ, మద్దిపాటి సత్యనారాయణ , కూటమి నాయకులు పాల్గొన్నారు.



# గ్రామ స్వరాజ్యమే కూటమి ప్రభుత్వం ధ్యేయం మంత్రి దుర్గేష్





కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

కొవ్వూరు : సంక్షేమం అభివృద్ధిలో కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు కొవ్వూరు మండలం మద్దూరు గ్రామంలో గ్రామ ంలో సుమారు రూ. 1. 30 కోట్లకు పైగా వ్యయంతో నిర్మించిన పలు అభివృద్ధి పనులను శనివారం రాష్ట్ర పర్యాటక సంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేష్ ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు తో కలిసి అభివృద్ధి పనులను ప్రారంభించారు. సర్పంచి ఉప్పులూరు ముని రాజేంద్రప్రసాదరావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. గ్రామంలో ఎన్.ఆర్.జి.ఎస్ పథకంలో రూ. 43.60 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయం మరియు రూ. 23..94 వ్యయంతో నిర్మించిన రైతు సేవా కేంద్రం భవనాన్ని ప్రారంభించి అనంతరం ఎంపీపీ నిధులు మరియు గ్రామ పంచాయతీ నిధులు రూ. 43.50 లక్షలతో సీసీ రోడ్స్ మరియు ఎంపీపీ నిధులు మరియు గ్రామ పంచాయతీ నిధులు రూ. 27.85 లక్షలతో నిర్మించిన సీసీ డ్రైన్స్ పనులను ప్రారంభించారు. మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ మద్దూరు గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దామని 2019- 24 మధ్య గత ప్రభుత్వం రాష్ట్రాన్ని పూర్తిగా దోచుకునే ఖాళీ ఖజానాను అప్పజెప్పిందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం గ్రామ స్వరాజ్యానికి పెద్దపీట వేస్తుందని పీఎం నరేంద్ర మోడీ సీఎం చంద్రబాబు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నాయకత్వంలో కేంద్ర సహకారంతో రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనిస్తుందని అన్నారు 2027 పుష్కరాలకు కొవ్వూరులో గోష్పాద క్షేత్రాన్ని అంతర్జాతీయ స్థాయికి తీర్చిదిద్దామని మంత్రి దుర్గేష్ హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వర రావు మాట్లాడుతూ కూటమి అధికారంలో వచ్చిన తర్వాత గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని మద్దూరు గ్రామంలో రోడ్లు డ్రైనేజీలు రైతు భరోసా కేంద్రాలు సచివాలయం ప్రారంభించామని మద్దూరు గ్రామ బిటి రోడ్ ను తొందరలోనే ప్రారంభిస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో అర్బన్ బ్యాంక్ చైర్మన్ మద్దిపట్ల శివరామ కృష్ణ , జనసేన ఇంచార్జ్ టీవీ రామారావు ఎంపీపీ కాకర్ల నారాయుడు మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ , సూరపని చిన్ని సొసైటీ అధ్యక్షులు , నాయుడు వీర్రాజు సర్పంచ్ ఉప్పులూరి బాబ్జి ఎమ్మార్వో ఎం దుర్గాప్రసాద్ టిడిపి రూరల్ అధ్యక్షులు , బేతిన నారాయణ బిజెపి మండల రూరల్ అధ్యక్షురాలు , దేగల సునీత కాపవరం సొసైటీ అధ్యక్షులు సుంకర సత్తిబాబు ఉప్పులూరి చిరంజీవి ఏఎంసి డైరెక్టర్ కొప్పాక విజయ్ కుమార్ కాపకాయల సతీష్ డాక్టర్ తోపరాల కళ్యాణ్ చక్రవర్తి దేగల లక్ష్మణరావు వేమగిరి వెంకట్రావు అంబటి నానాజీ , అంబటి నాగరాజు పిండి కృష్ణ పైపూరి నాగమణి కూటమి నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# జనసేన ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాసు పై ధ్వజమెత్తిన తోట రామకృష్ణ

కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి

తాళ్లపూడి -రాష్ట్ర కాపు జేఏసీ సభ్యులు తోట రామకృష్ణ తాళ్లపూడి మండలం పెద్దేవం గ్రామంలో తన నివాసం వద్ద పత్రిక సమావేశం శనివారం ఏర్పాటు చేశారు. తోట రామకృష్ణ మాట్లాడుతూ కాపు సామాజిక వర్గానికి చెందిన అంబటి రాంబాబు పై కూటమి ప్రభుత్వం చేస్తున్న కక్ష సాధింపులకు కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభం కాపు సంఘం తరపున తీవ్రంగా ఖండించిన దానిపై కాపు అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేసిన ముద్రగడ పద్మనాభం ను బొలిశెట్టి శ్రీనివాస్ పేరు మార్చుకుని రెడ్డివయ్యవనటం చాలా తప్పు అన్నారు, వంగవీటి మోహనరంగా తర్వాత కాపు ఉద్యమాలను ఆ స్థాయికి తీసుకెళ్లిన వ్యక్తి ముద్రగడ పద్మనాభం అని గుర్తు చేశారు. పేరు మార్చుకున్నంత మాత్రాన ఆయన కాపు కాకుండా పోరని కాపులకు ఆత్మీయుడు, ఆత్మబంధువు కాకపోవడమే అన్నారు. బొలిశెట్టి శ్రీనివాస్ కూడా అనేక కాపు ఉద్యమాలలో పాల్గొన్నారు ఆయన ఈ రకంగా మాట్లాడటం కాపు ఐక్యతను దెబ్బతీస్తుందని, ఈ తరుణంలోనే కాపులంతా ఐక్యతగా ఉండాలని అన్నారు. ఈ కక్ష సాధింపులు ఇలాగే కొనసాగితే కాపు ఉద్యమాలు తప్పవని హెచ్చరించారు. జనసేన లో ఉన్న కాపులందరూ కూడా మరొక సారి ఆలోచించి కాపులందరూ ఐకమత్యంగా ఉండటానికి మీరు కూడా ముందు ఉండి నడిపించాలని కోరారు అలాగే ప్రభుత్వం ఏర్పడి 2 సంవత్సరములు అవుతున్న ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చెయ్యడం లేదు అని కాపులకు గత ప్రభుత్వం 15000 వేలు చొప్పున ప్రతి 45ఏళ్ళు వచ్చిన ప్రతి మహిళకు అకౌంట్ లో డబ్బులు జమ చేశారు అని . ఇప్పుడు కూటమి ప్రభుత్వం కాపుల ఓట్ల తో విజయం పొంది కాపులను గాలికి వదిలేసింది అని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో తాళ్లపూడి మండలం కాపు సంఘం అధ్యక్షుడు నామా ప్రకాశం,కాపు సంఘం జిల్లా వైస్ ప్రెసిడెంట్ వనిమిరెడ్డి శ్రీను,కాపు నాయకులు కొలిశెట్టి నాగేశ్వరావు,ఇంటి వీర్రాజు,కోడి గంగారావు, చముకూరి. సత్యనారాయణ, యండపల్లి వీర వెంకట సత్యనారాయణ, మెన్నీ గణేష్, మెన్నీ చిన్న, మెన్ని చిట్టయ్య యండపల్లి కృష్ణార్జునులు, గనిశెట్టి కృష్ణారావు, నాయుడు రత్నాజీ ,ముద్రగడ అభిమాని సీలి ప్రసాద్ కాపు సంఘం నాయకులు పాల్గొన్నారు..



# రైతుల సంక్షేమమే సొసైటీల లక్ష్యం - ఎమ్మెల్యే ముప్పిడి





కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

తాళ్లపూడి సొసైటీ ల ద్వారా వినియోగదారులకు, రైతులకు నాణ్యమైన ఉత్పత్తులు విక్రయాలకి అవకాశం ఉంటుందని వాటిని వినియోగించు కోవాలని కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. తాళ్లపూడి మండలం లోని అన్నదేవరపేట సొసైటీ ఆధ్వర్యంలో. అన్నదేవరపేట గ్రామంలో పెట్రోల్ బంక్ ను కూటమి నాయకులతో కలిసి ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు శనివారం పునః ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత వైకాపా ప్రభుత్వం లో పెట్రోల్ బంక్ నడపలేక మూత వేశారని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజల కు అందుబాటులో ఉండే విధంగా అన్నదేవరపేట సొసైటీ నూతన అధ్యక్షులు జి.వి ఆధ్వర్యంలో రు. 40 లక్షలతో పునః ప్రారంభించి పెట్రోల్,డీజిల్ బంకును తిరిగి ప్రారంభించామని తెలిపారు. ఈ సొసైటీ కి సంబంధించి వేగేశ్వరపురం లో ప్రభుత్వ భవనాలు ఖాళీగా ఉన్నాయని అక్కడ విత్తనములు ఎరువులు గోదాములు ఏర్పాటు చేయాలని మండల బిజెపి అధ్యక్షులు రామకృష్ణ ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. మొదటి కొనుగోలు పైడిమెట్ట ఎత్తి పోతల పథకం అధ్యక్షులు ముళ్ళపూడి రామచంద్రం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మద్దిపట్ల శివరామ కృష్ణ , అల్లూరి విక్రమాదిత్య సూరపని చిన్ని , కాకర్ల సత్యేంద్ర , సొసైటీ డైరెక్టర్లు వెలుగుబంటి బాలకృష్ణ చెవ్వూరి బంగారాజు కోటారు వెంకట్రావు , కూచిపూడి గణపతి శేష , తాడిపూడి సొసైటీ అధ్యక్షులు నామ కొండబాబు చెన్న సత్యనారాయణ రాగోలపల్లి సొసైటీ అధ్యక్షులుఅనపర్తి ప్రసాద్ , ప్రకాష్ కోట్నీస్ కందుల నాగు , కైగాల శ్రీనివాసరావు ప్రకాశం , బిజెపి తాళ్లపూడిమండల అధ్యక్షులు ఇందుగుల రామకృష్ణ , వీరా హరిబాబు అన్నంరెడ్డి సత్తిబాబు , రమణ , సోమ శేఖర్ కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




# 'సాంప్రదాయిని సుప్పిని సుద్దపూసని'

## ట్రైలర్ లాంచ్‌లో పాల్గొన్న అనిల్ రావిపూడి

శివాజీ – లయ ప్రధానపాత్రలో నటించిన చిత్రం 'సాంప్రదాయిని సుప్పిని సుద్దపూసని' సుధీర్ శ్రీరామ్ దర్శకత్వం వహించిన ఈ సినిమా ఫిబ్రవరి 12 నుంచి ఈటీవీ విన్ వేదికగా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో తాజాగా ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌ను నిర్వహించారు. అనిల్ రావిపూడి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నా సినిమాలో హీరోలే నాకు దేవుళ్లు. వాళ్లను అలానే చూస్తాను. ఈ సినిమాలో లయ కొత్తగా కనిపించనున్నారు. శివాజీ సినిమాను ఎంత ప్రేమిస్తారో అందరికీ తెలిసిందే. 'సాంప్రదాయిని సుప్పిని సుద్దపూసని' అందరినీ నవ్విస్తుంది. ఈ ఈవెంట్‌కు పిలవడం కోసం శివాజీ ఫోన్ చేసినప్పుడు ఒక మాట చెప్పాడు. 'ఈసారి జాగ్రత్తగా మట్లాడతాను' అని చెప్పారు. కచ్చితంగా వస్తానన్నాను' అని అనిల్ రావిపూడి అన్నారు. ఈ సినిమా నవ్విస్తుందా.. భయపెడుతుందా? అనగా..నవ్విస్తూ.. భయపెడుతుంది. చివరి వరకూ ఉత్కంఠ ఉంటుందని శివాజీ అన్నాడు. 50ఏళ్ల పూర్తవుతున్న సందర్భంగా నిర్మాతగా మారే అవకాశాలు ఏమైనా ఉన్నాయా? అంటే.. అనిల్ రావిపూడి హీరోగా చేస్తే.. నేను నిర్మాతను అవుతా. ఎందుకంటే అనిల్ మల్టీటాలెంటెడ్ అని కితాబునిచ్చారు. నా కెరీర్ పూర్తయిందని అనుకున్నాను. ఆ సమయంలో ఓటీటీ వచ్చింది. అలా మరోసారి నా కెరీర్ ఊపందుకుంది. నా 30 ఏళ్ల కెరీర్‌లో నేను నటించిన అన్ని సినిమాలు హిట్ అయ్యాయి. 99 శాతం విజయం సాధించాయని శివాజీ అన్నాడు. నేను ఈ పాత్ర గురించి చెప్పినప్పుడు ఇలా ఉంటుందని అనుకోలేదు. తన కుటుంబం కోసం ఏమైనా చేసే పాత్ర ఇది. అందుకే అలా అనిపిస్తుంది. సెకండ్ ఇన్నింగ్స్ మొదలుపెట్టాక మీరు అనుకున్న పాత్రలు రావడం లేదనే బాధ ఏమైనా ఉందా? సక్సెస్ ఉంటే ప్రతి మనిషికి కచ్చితంగా ఎనర్జీ వస్తుంది. ఆడియన్స్‌కు మన నటన నచ్చుతుంది అని అర్థం అవుతుంది.

# జీ5 వేదికగా ఓటిటిలోకి మన శంకరవరప్రసాద్ గారు

మెగాస్టార్ చిరంజీవి అభిమానులు ఎంతగానో ఎదురుచూస్తున్న ఆ క్షణం రానే వచ్చేసింది. ఈ ఏడాది సంక్రాంతి కానుకగా విడుదలై బాక్సాఫీస్ వద్ద కలెక్షన్ల సునామీ సృష్టించిన 'మన శంకర వరప్రసాద్ గారు' చిత్రం ఇప్పుడు డిజిటల్ తెరపై సందడి చేసేందుకు సిద్ధమైంది. ప్రముఖ ఓటీటీ సంస్థ జీ5 ఈ చిత్ర డిజిటల్ హక్కులను సొంతం చేసుకోగా.. ఈ సినిమాను ఫిబ్రవరి 11నుంచి తెలుగుతో పాటు తమిళం, మలయాళం, హిందీ, కన్నడ భాషల్లో స్ట్రీమింగ్ కాబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. దర్శకుడు అనిల్ రావిపూడి మార్కు కామెడీ మరియు ఫ్యామిలీ ఎమోషన్స్‌తో రూపొందిన ఈ చిత్రం, థియేటర్లలో ఏకంగా రూ.375 కోట్లకు పైగా వసూళ్లు సాధించి ఇండస్ట్రీ హిట్లలో ఒకటిగా నిలిచింది. మెగాస్టార్ చిరంజీవి సరసన నయనతార కథానాయికగా నటించగా, విక్టరీ వెంకటేష్ తన స్పెషల్ అప్పీరెన్స్‌తో ప్రేక్షకులను ఫిదా చేశారు. ముఖ్యంగా ఓటీటీలో స్ట్రీమింగ్ అయ్యే వెర్షన్‌లో థియేటర్లో కట్ చేసిన కొన్ని చిరంజీవి, ÷ఎ గణెళిష్ కాంబినేషన్ కామెడీ సీన్లను కూడా జత చేయబోతుండటం విశేషం.







# సిద్ధూ జొన్నలగడ్డ కొత్త చిత్రం

## డైరెక్టర్ ఆర్ఎస్‌జెతో మూవీ

టాలీవుడ్ స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ కొత్త సినిమాను ప్రారంభించాడు. శనివారం ఫిబ్రవరి7 ఆయన పుట్టినరోజు సందర్భంగా అభిమానులకు అదిరిపోయే అప్‌డేట్ అందింది. ప్రస్తుతం సరైన హిట్లు లేక సతమవుతున్న సిద్ధు తన తదుపరి చిత్రాన్ని దర్శకుడు స్వరూప్ ఆర్ఎస్‌జే (ఏజెంట్ సాయి శ్రీనివాస ఆత్రేయ ఫేమ్) తో చేయనున్నట్లు అధికారికంగా ప్రకటించారు. ఈ క్రేజీ కాంబినేషన్‌లో రాబోతున్న చిత్రాన్ని ప్రముఖ నిర్మాణ సంస్థలు సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ మరియు ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ప్రస్తుతం 'ప్రొడక్షన్ నెం. 40'గా పిలుస్తున్న ఈ సినిమాకు సంబంధించి త్వరలోనే మరిన్ని వివరాలను చిత్రబృందం వెల్లడించనుంది. సిద్ధు తనదైన శైలిలో మరోసారి వెండితెరపై మ్యాజిక్ చేయడానికి సిద్ధమవుతున్నారని ఈసారి బాక్సాఫీస్ వద్ద బ్లాస్ట్ ఖాయమని చిత్ర యూనిట్ ధీమా వ్యక్తం చేస్తూ సిద్ధుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపింది. సితార బ్యానర్‌లో సిద్ధుకి ఇది హ్యాట్రిక్ సినిమా కావడం విశేషం.

# జపాన్‌లో ప్రభాస్‌కు సూపర్ క్రేజీ

## అనన్ మ్యాగజైన్ కవర్‌పై ప్రభాస్ ఫోటో

టాలీవుడ్ రెబల్ స్టార్ ప్రభాస్ క్రేజ్ రోజు రోజుకీ ప్రపంచవ్యాప్తంగా మరింత విస్తరిస్తోంది. ఇప్పటికే పాన్ ఇండియా స్టార్‌గా గుర్తింపు పొందిన ఆయన, ఇప్పుడు అంతర్జాతీయ వేదికలపైనా తన ముద్రను బలంగా వేస్తున్నారు. తాజాగా జపాన్‌కు చెందిన ప్రముఖ లైఫ్ స్టైల్ మ్యాగజైన్ 'అనన్' కవర్ పేజీపై ప్రభాస్ కనిపించడం అభిమానుల్లో ఉత్సాహాన్ని రేకెత్తిస్తోంది. ఫిబ్రవరి 10న విడుదల కానున్న ఈ మ్యాగజైన్ 2483వ సంచిక బ్యాక్ కవర్‌పై ప్రభాస్ ప్రత్యేకంగా చోటు సంపాదించటం విశేషం. ఈ గౌరవం సాధించిన మొట్టమొదటి భారతీయ నటుడిగా ప్రభాస్ రికార్డు సృష్టించారు. గతంలో 'ఆర్ఆర్ఆర్' సినిమా సంచలన విజయం తర్వాత ఎన్టీఆర్, రామ్ చరణ్ కలిసి ఈ మ్యాగజైన్ కవర్‌పై కనిపించిన విషయం తెలిసిందే. అయితే, ఒక భారతీయ హీరో సోలోగా అనన్ కవర్‌పై మెరవడం మాత్రం ప్రభాస్‌తోనే మొదలైంది. దీంతో ఆయన అంతర్జాతీయ ఫ్యాన్ బేస్ ఎంత బలంగా ఉందో మరోసారి రుజువైంది. ఆయన వ్యక్తిత్వం, స్టైలిష్ లుక్, గంభీరమైన ఆరా ఈ ఫోటోషూట్‌లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. మ్యాగజైన్ డిజైన్‌లో ప్రభాస్‌కు ఇచ్చిన ప్రాధాన్యం ఆయన గ్లోబల్ ఇమేజ్‌ను ప్రతిబింబిస్తోంది. డిసెంబర్ 2025లో తన సినిమాల ప్రమోషన్ నిమిత్తం ప్రభాస్ టోక్యో పర్యటనకు వెళ్లిన సమయంలో ఈ ఫోటోషూట్ నిర్వహించినట్లు సమాచారం. అప్పటినుంచే జపాన్ మీడియాలో ఆయనపై ప్రత్యేక కథనాలు వెలువడుతుండగా, ఇప్పుడు అనన్ మ్యాగజైన్ కవర్‌తో ఆ ఆసక్తి మరింత పెరిగింది. జపాన్‌లో ప్రభాస్‌కు ఉన్న ఫ్యాన్ ఫాలోయింగ్, ముఖ్యంగా 'బాహుబలి' తర్వాత ఏర్పడిన ఆదరణ, ఈ గుర్తింపుకు ప్రధాన కారణంగా చెప్పుకోవచ్చు. ఈ వార్త బయటకు రాగానే సోషల్ మీడియా వేదికలపై ప్రభాస్ అభిమానులు ఆనందోత్సాహాలు వ్యక్తం చేస్తున్నారు.




# పవన్ అభిమానులకు డబుల్ ధమాకా

వచ్చేనెలలో ఉస్తాద్ విడుదలతో పాటు కొత్త మూవీకి రెడీ

పవన్ కళ్యాణ్ అభిమానులకు వచ్చే నెల నిజంగానే డబుల్ ట్రీట్ కానుంది. ఒకవైపు ఆయన హీరోగా నటించిన 'ఉస్తాద్ భగత్ సింగ్' చిత్రం విడుదలకు సిద్ధమవుతుండగా, మరోవైపు కొత్త సినిమాకు కూడా శ్రీకారం చుట్టబోతున్నారు. ప్రస్తుతం పవన్ కళ్యాణ్ సరికొత్త స్టైలిష్ లుక్‌లో కనిపిస్తుండటం అభిమానుల్లో మరింత ఆసక్తి పెంచుతోంది. పవన్ కళ్యాణ్ నటించిన 'ఉస్తాద్ భగత్ సింగ్' సినిమా మార్చి 26న ప్రేక్షకుల ముందుకు రానుంది. అదే నెలలో ఆయన కొత్త ప్రాజెక్ట్ కూడా ప్రారంభం కానుంది. ఉగాది సందర్భంగా మార్చి 19న పవన్ కళ్యాణ్ –సురేందర్ రెడ్డి కాంబినేషన్‌లో తెరకెక్కనున్న చిత్రానికి పూజా కార్యక్రమాలు జరగనున్నట్లు సమాచారం. గ్యాంగ్‌స్టర్ బ్యాక్‌డ్రాప్‌లో రూపొందనున్న ఈ సినిమాకు రెగ్యులర్ షూటింగ్ ఏప్రిల్ తొలి వారం నుంచి ప్రారంభమయ్యే అవకాశం ఉందని సినీ వర్గాలు చెబుతున్నాయి. ఈ చిత్రాన్ని రామ్ తాళ్లూరి నిర్మించనున్నారని, పాన్ ఇండియా స్థాయిలో భారీ బ్జడెట్‌తో రూపొందించేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నారని టాక్. త్వరలోనే అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉంది. ప్రస్తుతం పవన్ కళ్యాణ్ కనిపిస్తున్న స్టైలిష్ లుక్ కూడా ఈ సినిమాకోసమే రెడీ చేసినదేనని ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే 'ఓజీ' చిత్రంలో ముంబై గ్యాంగ్‌స్టర్‌గా కనిపించి ప్రేక్షకులను ఆకట్టుకున్న పవన్ కళ్యాణ్‌ను అదే తరహా పాత్రల్లో చూడాలని నేటి తరం ప్రేక్షకులు కోరుకుంటున్నారు. ఆ అభిరుచిని దృష్టిలో పెట్టుకుని మరోసారి గ్యాంగ్‌స్టర్ బ్యాక్‌డ్రాప్ కథనే ఎంచుకున్నారని ఫ్యాన్స్ భావిస్తున్నారు. రాబోయే ఈ సినిమా 'ఓజీ' కంటే కూడా ఎక్కువ క్రేజ్ తెచ్చుకుంటుందని అభిమానులు నమ్మకం వ్యక్తం చేస్తున్నారు. ఈ చిత్రానికి ప్రముఖ సంగీత దర్శకుడు అనిరుద్ సంగీతం అందించే అవకాశాలు ఉన్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. నటీనటుల వివరాలు, ముఖ్యంగా విలన్ పాత్రలో ఓ ప్రముఖ హీరో కనిపించే అవకాశం ఉందన్న ప్రచారం ఆసక్తిని రేకెత్తిస్తోంది. అధికారిక ప్రకటన కోసం అభిమానులు ఎదురుచూస్తున్నారు.




